
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States



CORPORATE COMMERCE™
College for Practical Exposure
MEC / CEC
B.Com / BBA
Coming soon @ Ameerpet
Beside Sarathi Studios

CA. China Masthan T
www corporatecommerce.in
94188 66666



సంపుటి : 23 | సంచిక : 288 | ది. 24-1-2025 | విజయవాడ | శుక్రవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# డబ్ల్యూ.ఈ.ఎఫ్. సదస్సు ద్వారా ప్రపంచ వేదికపై 'ఏపీ బ్రాండ్' ఇమేజ్

- ముఖాముఖి భేటీలు, సదస్సులు, చర్చలతో ఏపిని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు
- ముగిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు బృందం పర్యటన...తిరుగు ప్రయాణం





**దావోస్,జనవరి 23 (వార్తాప్రభ) :** ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచడం, రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు తీసుకురావడం కోసం నెట్వర్క్‌ను ఏర్పాటు చేసుకోవడం లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగు రోజుల దావోస్ పర్యటన విజయవంతంగా ముగిసింది. ఈ నాలుగు రోజులు ఒకవైపు ప్రపంచంలోని ప్రముఖ సంస్థల సీఈవోలు-అధిపతులతో, పలు దేశాల ప్రతినిధులతో చర్చలు జరుపుతూనే... మరోవైపు రౌండ్ టేబుల్ సమావేశాలు, సదస్సుల్లో విరామం లేకుండా పాల్గొని ఆంధ్రప్రదేశ్‌ను, ఎపి బ్రాండ్‌ను ముఖ్యమంత్రి ప్రమోట్ చేశారు.

**సమావేశాలు సఫలం :** ప్రపంచం దేశాల నుంచి దావోస్‌కు వచ్చిన పెట్టుబడిదారులను ఆకట్టుకోవడంలో చంద్రబాబు సంపూర్ణంగా సఫలమయ్యారు. వివిధ రంగాలకు చెందిన దాదాపు 15 ప్రపంచ అత్యున్నత వాణిజ్య సంస్థల అధిపతులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు. వాణిజ్యాభివృద్ధికి, పారిశ్రామికవేత్తల కోసం రాష్ట్రం కొత్తగా తీసుకువచ్చిన పాలసీలు, స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికలు... పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయసహకారాల గురించి వివరించారు. రాష్ట్రానికి వచ్చి అనుకూలతలను ప్రత్యక్షంగా పరిశీలించాలని వారిని ఆహ్వానించారు. దీంతో పలు ప్రముఖ సంస్థలు రాష్ట్రంలో తమ ప్రాజెక్టులను నెలకొల్పేందుకు ఆసక్తి కనబరిచాయి. స్వయంగా రాష్ట్రంలో పర్యటించి పెట్టుబడుల అంశాలన్నీ ముందుకు తీసుకెళ్లేందుకు ఆయా సంస్థలు సంసిద్ధతను వ్యక్తం చేశాయి.

**పర్యటన మొదటి రోజు :** వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు తొలిరోజు పర్యటనలో ముందుగా జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో స్విట్జర్లాండ్‌లోని భారత అంబాసిడర్ మృధుల్ కుమార్‌తో సమావేశమై రాష్ట్రానికి స్విట్జర్లాండ్ నుంచి పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మాస్యుటికల్స్, మెడికల్ డివైజ్‌లు, టెక్నికల్ టెక్స్‌టైల్స్, రైల్ కాంపోనెంట్ వంటి తయారీ రంగంలో విస్తృతంగా అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. ఏపీ, స్విట్జర్లాండ్ యూనివర్సిటీలు.. ఏపీలో ఏర్పాటు చేస్తున్న స్కిల్లింగ్, ఏఐ యూనివర్సిటీకి కలిసి పనిచేసేలా చూడాలని మృధుల్ కుమార్‌కు చెప్పారు.

**స్విట్జర్లాండ్ కంపెనీల సీఈవోలతో భేటీ :** స్విస్‌మెన్, ఓర్లికాన్, ఆంగ్స్ ఫిస్టర్, స్విస్ టెక్స్‌టైల్స్ సీఈవోలతో సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు. స్విస్‌మెన్: రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు, ఇన్నోవేషన్ హబ్‌లు - ఇంక్యుబేటర్ల ఏర్పాటు, స్విస్ వెట్ తరహాలో రాష్ట్రంలో ప్లంబింగ్ ల్యాబ్‌ల ఏర్పాటుకు, శిక్షణ కార్యక్రమాలకు 'స్విస్‌మెన్' కంపెనీ ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు.

# గొప్ప విజన్ ఉన్న నాయకుడు నారా లోకేష్ బాబు

- యువగళం పాదయాత్రతో రాష్ట్ర దిశా దశ మార్చిన నారా లోకేష్.
- రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.



**నూజివీడు/తుక్కులూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆధ్వర్యంలో నూజివీడులో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ బాబు 41 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మొదటిగా తెలుగుదేశం నాయకులతో కలిసి మంత్రి అడవి ఆంజనేయ స్వామి గుడి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుమారు 10 వేలమంది నాయకులు కార్యకర్తలు మహిళలు యువతతో భారీ ర్యాలీ ప్రారంభించారు. సుమారు 10 కిలో మీటర్ల మేర నగర ప్రధాన రహదారి నుండి ఈ ర్యాలీ కొనసాగింది మధ్య మధ్య మధ్యలో కార్యకర్తలకు అభివాదం చేస్తూ కేక్ కత్తిరించి కార్యకర్తలకు పంపిణీ చేశారు . గాంధీ నగర్ నందన వనంలో ముగిసిన ర్యాలీ తరువాత భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు తినిపించి లోకేష్ బాబుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్ర విద్యా,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినాన్ని ఇంత ఘనంగా నిర్వహించిన నాయకుల కార్యకర్తలకు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ మన యువనాయకుడు నారా లోకేష్ బాబు పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవడం తెలుగుదేశం కుటుంబ సభ్యులకు ఒక పండగ అని మంత్రి పేర్కొన్నారు. లోకేష్ నాయకత్వంలో బహుళ జాతి సంస్థలు గూగుల్, రీలయన్స్ వంటి సంస్థలు రాష్ట్రంలో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారన్నారు లోకేష్ బాబు నాయకత్వంలో స్టీల్ దిగ్గజ సంస్థలు విశాఖపట్నం లో వేల కోట్లు పెట్టుబడులు పెట్టాయన్నారు. శోభనాచల భగవనుని ఆశీస్సులు లోకేష్ బాబు పై ఉండాలని తద్వారా మంచి పరిపాలన అందించాలని, ఆకాంక్షించారు.లోకేష్ బాబు నాయకత్వంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.లోకేష్ నాయకత్వంలో నూజివీడు నియోజకవర్గ ప్రజలు, జిల్లా ప్రజలందరికీ ఉపాధి ఉద్యోగాలు కలగాలని, అందరి జీవితాల్లో ఆనందం సిద్ధించాలని ఆకాంక్షించారు. శోభనాచల భగవానుడు ఆశీస్సులతో రాష్ట్రంలో నారా చంద్రబాబు లోకేష్ బాబు నాయకత్వంలో జిల్లాలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని అభిలాషించారు. అలాగే రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు అమలుకు ప్రజలు సహకరించాలన్నారు.రైతులంతా సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంకో వర్షాలు కురవాలి, ప్రకృతి సహకరించాలని దానికి ఆ శోభనాచల భగవానుడి కరుణా కటాక్షం ఉండాలన్నారు. శోభనాచల భగవానుడి చల్లని దీవెనలు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండి తద్వారా ప్రజలకు మంచి పరిపాలన అందాలన్నారు. ఈ కొత్త సంవత్సరంలో దేవుళ్ళ అందరి ఆశీస్సులతో మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు లోకేష్ నాయకత్వంలో ప్రజలకు అంతా మేలు జరుగుతుందన్నారు. నూజివీడు నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నమన్నారు. రానున్న 3 సంవత్సరాల్లో అమరావతిలో దేశంలో ఎక్కడా లేని రాజధాని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం వరల్డ్ బ్యాంక్ ఆర్ధిక సహాయంతో దేశంలోనే నెంబరు 1 రాజధానిని నిర్మించబోతున్న కూటమి ప్రభుత్వం చిత్త శుద్దితో అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి మన నారా చంద్రబాబు నాయుడు లోకేష్ వారి సంకల్పానికి మనమందరం సహకరించాలని కోరారు. రాష్ట్ర అభివృద్ధికి సంక్షేమం కోసం రోజుకి 14 గంటలు కష్టపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు. భావి తరాల అభివృద్దే అజెండాగా పనిచేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రపంచ దేశాలన్నీ పర్యటించి సాంకేతికను నూతన విధానాలన్ని జోడించి రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి మన చంద్రబాబు అన్నారు. త్వరలో చింతలపూడి ప్రాజెక్టును పూర్తి చేసి నియోజకవర్గ ప్రజల త్రాగు ,సాగు నీటి కష్టాలు త్వరలో తీరుస్తున్న ప్రభుత్వం మాది అన్నారు. అలాగే గొప్ప విజన్ ఉన్న యువ నాయకుడు మన నారా లోకేష్ బాబు అన్నారు. ఎంతో అనుభవం చిత్త శుద్ధి ఉన్న నాయకుడు మన ముఖ్యమంత్రి అన్నారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48 గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం మాది మంత్రి రూ.20 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు నూజివీడు నియోజకవర్గంలో రూ.,20 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు త్వరలో పూర్తి చేస్తామన్నారు

**ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటి నెరవేరుస్తున్న ప్రభుత్వము కూటమి ప్రభుత్వం..** ప్రజలు తమకు అందించిన అఖండ విజయాన్ని బాధ్యతగా స్వీకరించి పేద ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు ప్రజలు తమపై నమ్మకం ఉంచి అందించిన విజయాన్ని బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ప్రజల ఆశలు , ఆకాంక్షలకు అనుగుణంగా పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయడు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే 5 ప్రధాన అంశాలపై చంద్రబాబునాయుడు సంతకాలు చేశారని, వాటిని పూర్తిస్థాయిలో నెరవేరుస్తున్నారన్నారు.రాష్ట్రంలో రూ.16 వందల కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేదలకు పెన్షన్ ను 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాక 3 నెలల బకాయిలను కూడా జులై, 1వ తేదీనే అందించారన్నారు. వికలాంగులకు రూ,6 వేలు,ఫెంక్షన్ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని మంత్రి అన్నారు, యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం త్వరలో కల్పిస్తామన్నారు.ఉచిత గ్యాస్ పంపిణీ దీపావళినుండి అందించామని రాష్ట్రంలోని 61 లక్షల మంది వృద్దులు, దివ్యాంగులకు ఒకటవ తేదీనే పెన్షన్ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినప్పటికీ ఇచ్చిన ప్రతీ హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మండల నాయకులు తెలుగుదేశం జనసేన కూటమి నాయకులు, పెద్దలు,వెంకటేశ్వరరావు, శ్రీనివాసు, రమేష్,రఘు, అది, మధు, దుర్గాప్రసాద్, ఇళయరాజా, జగదీష్, సాంబశివరావు,బాలకృష్ణ, వర్మ, నాగేశ్వరరావు, ఎమ్, సుబ్రహ్మణ్యం, రఘునాథ్, హరినాథ్,గ్రామ పెద్దలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ప్రజలు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో విప్రో విస్తరణ

- గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్
- 5000 మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు



**హైదరాబాద్, జనవరి 23 (వార్తాప్రభ) :** విప్రో కంపెనీ హైదరాబాద్ లో తమ క్యాంపస్ విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లి లో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ తో సమావేశమయ్యారు. అనంతరం ఈ కీలక ప్రకటన విడుదల చేశారు.హైదరాబాద్‌లో ఐటీ రంగం వృద్ధిలో విప్రో కీలక భాగస్వామి. విప్రో క్యాంపస్ విస్తరణతో రాష్ట్రంలో సాంకేతిక రంగం మరింత వృద్ధి చెందనుంది. ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి. కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు మూడేండ్లలో పూర్తవుతుంది. ప్రభుత్వంతో విప్రో చేసుకున్న ఒప్పందంతో ప్రపంచ ఐటీ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ ఖ్యాతి మరింత బలోపేతమవుతుంది. విప్రో విస్తరణ ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం తమకు ఉత్సాహంగా ఉందని ఈ సందర్భంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు విప్రో కంపెనీని ఆహ్వానించారు

# అధికార లాంఛనాల నడుమ అమర జవాన్ కార్తీక్ యాదవ్ అంత్యక్రియలు..

- పాల్గొన్న జిల్లా కలెక్టర్, పూతలపట్టు,చిత్తూరు ఎం.ఎల్.ఏ.లు
- అంత్యక్రియాలలో పాల్గొనడానికి వేలాదిగా తరలి వచ్చిన యువత
- దేశం కోసం పోరాడాలన్న యువతకు స్ఫూర్తిగా నిలిచిన వీర జవాన్ కార్తీక్ యాదవ్..
- వీర జవాన్ కుటుంబానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారాలు అందిస్తాం - జిల్లా కలెక్టర్
- పూతలపట్టు శాసన సభ్యులు



**బంగారుపాళ్యం,జనవరి 23 (వార్తాప్రభ) :** కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో జరిగిన భీకర పోరాటంలో మరణించిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. బుధవారం వీర జవాన్ కార్తీక్ కు తన స్వగ్రామమైన బంగారు-పాళ్యం మండల, ఎగువ రాగిమానుపెంటలో అధికారిక లాంఛనాలతో నిర్వహించిన అంత్యక్రియలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, పూతలపట్టు,చిత్తూరు ఎం ఎల్ ఏ లు కే.మురళీ మోహన్, గురజాల జగన్మోహన్, తదితరులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీర జవాన్ కార్తీక్ యాదవ్ కాశ్మీర్ సరిహద్దుల్లో ఆదివారం ఉగ్రవాదులతో పోరాడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మరణించారని, వీరోచితంగా పోరాడి అసువులు బాసిన వీర జవాన్ కార్తీక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున అండగా నిలిచి పూర్తి సహకారం అందించడానికి ముఖ్యమంత్రి కార్యాలయంతో సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం పోరాడాలన్న యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. వీర జవాన్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించడం జరుగుతు ందన్నారు. కార్తీక్ కుటుంబం వ్యవసాయంపై ఆదారపడి జీవించేవారని వారి కుటుంబానికి ఐదు ఎకరాల భూమి ప్రభుత్వం తరపున అందించే చర్యలు చేపడతామన్నారు. పూతలపట్టు ఎం ఎల్ ఏ మాట్లాడుతూ కాశ్మీర్ సరిహద్దుల్లో ఉగ్రవాదులతో పోరాడి వీరమరణం పొందిన వీర జవాన్ కార్తీక్ దేశం కోసం చేసిన త్యాగం యువతకు ఆదర్శమని తెలిపారు. అమర జవాన్ మరణం అతని కుటుంబానికి తీరని లోటని, కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాధించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనలో ఉన్నారని, కార్తీక్ మరణ వార్త తెలిసిన వెంటనే అతని వీరమరణం వృధా పోకూడదని, రాష్ట్ర ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారని తెలిపారు. వీర జవాన్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా జిల్లా కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. ఎగువరాగిమానుపెంటలో కార్తీక్ కుటుంబం నివాసం ఉంటున్న కాలనీకి వీరజవాన్ కార్తీక్ పేరు పెట్టేలా పంచాయతీ తరపున తీర్మానం చేయడం జరిగిందని, అతను చదువుకున్న పాఠశాలలో విగ్రహం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

# మంత్రిపదవి, ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల్లో ప్రాధాన్యత కల్పించాలి

- కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి యాదవులదే కీలకపాత్ర
- సదర్ ను రాష్ట్రపండుగగా గుర్తించినందుకు సీఎం రేవంత్ రెడ్డికి మరియు ఎంపీ ఏం అనిల్ కుమార్ యాదవ్ కి కృతజ్ఞతలు.
- మీడియాతో అఖిల భారత యాదవ మహాసభ నూతన అధ్యక్షుడు చింతల రవీంద్రనాథ్ యాదవ్



**హైదరాబాద్,జనవరి 23 (వార్తాప్రభ) :** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి యాదవులు కీలక పాత్ర పోషించారని అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్ అన్నారు. ఇటీవల జైపూర్ లో జరిగిన అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం గురువారం ఉదయం ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడిన యాదవులకు మంత్రివర్గంలో స్థానం కల్పించడంతోపాటు టీచర్, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల సీట్ల కేటాయింపుల్లో యాదవులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడి అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంలోని నలుమూలల్లో ఉన్న యాదవుల అభివృద్ధి, సంక్షేమం కోసం తగిన కృషి చేస్తానని అన్నారు. అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు అఖిల భారత యాదవ మహాసభ జాతీయ అధ్యక్షులు స్వపన్ కుమార్ ఘోష్, కార్యనిర్వహక అధ్యక్షులు మాజీ ఎంపీ శ్యామ్ సింగ్ యాదవ్, జాతీయ కార్యనిర్వహక అధ్యక్షులు ఎస్ సోం ప్రకాష్ యాదవ్ , జాతీయ ఉపాధ్యక్షులు సత్య ప్రకాష్ సింగ్ యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి , దక్షిణ భారత ఇంచార్జ్ ఆర్. లక్ష్మణ్ యాదవ్ , నియామక పత్రాన్ని విడుదల చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి బల్బీర్ సింగ్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే.. రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లా అధ్యక్షులకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. జాతీయ న్యాయకత్వం తనపై నమ్మకం ఉంచి, గురుతర రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన తండ్రి కీ.శే. చింతల లక్ష్మణ్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభకు చేసిన సేవలే స్ఫూర్తిగా అందరికీ అందుబాటులో ఉంటూ సంఘం అభివృద్ధికి కృషి చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు రావడం జరిగింది చెప్పారు. అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులుగా, కోకపేట్ శ్రీ కృష్ణ యాదవ్ భవన్ ట్రస్ట్ చైర్మన్ గా పనిచేసిన అనుభవంతో యాదవుల అభివృద్ధి కోసం మరింత సమర్థవంతంగా పని చేస్తానని అన్నారు. అలాగే దశాబ్ది కాలంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన జాతీయ సంరక్షకులు బద్దుల బాబురావు యాదవ్ వంటి అనుభవజ్ఞులతో పనిచేయడం ఎంతో ఉత్సాహాన్ని నింపిందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యప్తంగా అన్ని జిల్లాల్లో పర్యటించి యదవులందరిని సంఘటిత పరిచి.. వారి సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు అన్ని విభాగాలను కలుపుకొని.. పునః పరిశీలించి కొత్త కమిటీలను ఏర్పాటు చేస్తానని ఆయన తెలిపారు. కులగణన జరిగేంత వరకు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్య నాయకులతో చర్చించి తగన కార్యాచరణ రూపొందించి, తనవంతు కృషి చేస్తామన్నారు. అదేవిధంగా సదర్ పండగను తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు రాజ్యసభ సభ్యులు ఏం అనిల్ కుమార్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జీహెచ్‌ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.71లక్షల దరఖాస్తులు

**హైదరాబాద్,జనవరి 23 (వార్తాప్రభ) :** జీహెచ్‌ఎంసీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల కోసం 10.71లక్షల దరఖాస్తులు వచ్చాయని గృహనిర్మాణశాఖ అధికారులు తెలిపారు. గురువారం వరకు 7.50లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని పేర్కొన్నారు. వారం రోజుల్లో మిగతా 3.21లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తి చేస్తామని వెల్లడించారు. సర్వే పూర్తయిన తర్వాతే జీహెచ్‌ఎంసీలో వార్డు సభలు నిర్వహిస్తామన్నారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో 2,249 మంది సిబ్బంది దరఖాస్తుల పరిశీలనలో పాల్గొంటున్నారని తెలిపారు. సర్వే సిబ్బంది వివరాలు https://indirammaindlu.telangana.gov.in/applicantSearch లో చూడొచ్చని పేర్కొన్నారు. గతంలో దరఖాస్తు చేసుకోని వారు వార్డు సభల్లో కొత్తగా దరఖాస్తులు ఇవ్వొచ్చని అధికారులు సూచించారు. మొదటి దశలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను కట్టేందుకు సర్కారు నిర్ణయం తీసుకుంది. దాని ప్రకారం జీహెచ్‌ఎంసీలోని 24 నియోజకవర్గాలకు 84వేల ఇళ్లు నిర్మించాల్సి ఉంటుంది. ప్రజాపాలన సభల్లో మొత్తం 10.71లక్షల దరఖాస్తులందాయి.

## బహిరంగ వేలము నోటీసు

**ఆర్ సి నెంబర్ 6 /2014/ ఏ 36 20-01-2025**

కృష్ణా జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వారి ఆదేశానుసారము జి.కొండూరు మండలములోని గంగినేనిపాలెం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ లో ఉన్న 53 జామాయిల్ చెట్లను తొలగించి బహిరంగ వేలము నిర్వహించడును.జిల్లా పరిషత్ హై స్కూల్ గంగినేనిపాలెం నందు 27-01-2025 తేదీన మధ్యాహ్నము మూడు గంటలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల ప్రజా పరిషత్ వారు మరియు గంగినేని పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సమక్షంలో ఈ బహిరంగ వేలము నిర్వహించబడును.

**ఇట్లు : మండల పరిషత్ అభివృద్ధి అధికారి,**
**జి.కొండూరు మండలం,ఎన్టీఆర్ జిల్లా, ఆంధ్ర ప్రదేశ్**

# వరద బాధితులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు




**మైలవరం,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి కాంప్లెక్సు సెల్లార్లలో దుకాణాలు నిర్వహిస్తున్న వరద బాధితులకు మంజూరైన నష్టపరిహారాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ గురువారం చెక్కుల రూపంలో అందజేశారు.కాంప్లెక్సులోని 50 మంది దుకాణ దారులకు రూ.12.75 లక్షలు మంజూరయ్యాయి. రూ.25 వేలు చొప్పున 49 మందికి రూ.12.25 లక్షలు మంజూరు కాగా, ఒకరికి రూ.50 వేలు మంజూరయ్యాయి.ఈ మొత్తాన్ని మైలవరంలోని కాంప్లెక్సు వద్ద ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కుల రూపంలో అందజేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అప్పట్లో వరద బాధితులను ఆదుకునే సమయంలో పట్టణ ప్రాంతాల్లో మున్సిపాలిటీ ఏరియాలోని దుకాణాలకు మాత్రమే నష్ట పరిహారం మంజూరైందని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న దుకాణదారులకు నష్టపరిహారం మంజూరు కాలేదనీ,ఈ సమస్య ను మంత్రి నారా లోకేష్ , జిల్లా ఇన్చార్జి మంత్రి , కలెక్టర్ దృష్టి కి తీసుకెళ్లి జిల్లా డి ఆర్ సి సమావేశంలో ప్రస్తావించినట్లు వెల్లడించారు.నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చెక్కులను బాధితులకు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత మైలవరం మండల అధ్యక్షుడు లంక లితీష్ , మైలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్,స్థానిక తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం లో ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

● కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు




**మైలవరం,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక శాసనసభ్యుని వారి కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు విచ్చేసి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి లోకేష్ పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ యువగళం పాదయాత్ర తో ప్రజాసమస్యలను తెలుసుకుని, వారి సమస్యల పరిష్కారంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించ డానికి మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని కొనియాడారు.కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ప్రథమ నాయకుడు నారా లోకేష్ అని తెలిపారు లోకేష్ భరోసాతో టీడీపీ సభ్యత్వాలను కోటికి పైగా తీసుకున్నారని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. తాజాగా విదేశీ పర్యటనలో భారీగా పెట్టుబడులను ఏపీకి తీసుకురావటానికి కృషి చేస్తున్నారనీ,ఐటీ రంగంలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏపీకి మంచిరోజులు వచ్చాయన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోకులం షెడ్ల నిర్మాణానికి ప్రభుత్వం పెద్దపీట

● పశుసంవర్ధక జెడి డాక్టర్ హనుమంతరావు




**చందర్లపాడు,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో గోకులం షెడ్డు నిర్మాణం లకి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఉమ్మడి కృష్ణా జిల్లా జాయింట్ డైరెక్టర్ హనుమంతరావు అన్నారు మండలంలోని కాసర బాద గ్రామంలో గురువారం నాడు పశుసంవర్ధక శాఖ వారోత్సవాలలో భాగంగా నిర్మించిన గోకులం షెడ్డు ను ఉచిత పశు వైద్య శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పాడిపంటలు ఎంత ముఖ్యమో గొర్రెలు మేకలు, ఆవులు ఎద్దులు గేదలు మొదలైనటువంటి పశువుల అభివృద్ధికి వాటి ఆరోగ్యా సంరక్షణకు బాగా ఉపయోగపడుతుందని దీని కోసం పశు సంవర్ధక శాఖ గట్టిగా పనిచేస్తుందని ఆయన అన్నారు. గోకులం షెడ్ల నిర్మాణం ద్వారా మొత్తం రెండు లక్షల 37 వేలు రూపాయలను ప్రభుత్వ సబ్సిడీ గా ఇస్తుందని మిగతా 23వేల రూపాయలను షెడ్ నిర్మాణదారులు షెడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలన్నారు దీని ద్వారా పశువులను సంరక్షించుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు. అనంతరం ఉచిత పశు వైద్య శిబిరంని ప్రారంభించారు ఈ వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధులు నట్టల నివారణ వ్యాధి నిరోధక శక్తి టీకాలు పశు వ్యాధి నివారణమొదలగు వాటి నుంచి ఎలా రక్షించుకోవాలని దానిపైన రైతులకు సలహాలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుద్దుకురి వెంకట కృష్ణారావు స్పెషల్ ఆఫీసర్ పద్మ ఉమా,అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమూర్తి సృజన, నందిగామ ఏడిఓ వెస్లీ మండల పశు వైద్యాధికారి జోజి బాబు గోకర్ల చిన్న నరసింహారావు మరియు వైద్య సిబ్బంది పాల్గున్నారు.

# తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికపూడి వరాల జల్లు



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** తిరువూరు నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 575 మార్కులు సాధిస్తే వారికి పాతికవేల రూపాయలు నగదు పురస్కారంలను అందిస్తానని తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు వరాల జల్లు కురిపించారు. రెక్క ఆడితే గాని డొక్కాడని పేద ఇంటి కుటుంబాల విద్యార్థిని విద్యార్థులకు శాసనసభ్యులు ప్రకటన ఒక ఆశా జ్యోతిగా కనపడుతుందని సర్వత్రా అంటున్నారు .నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఏపీ డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. అన్ని పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగాలు సాధించేందుకు పరమపద సోపానం వలె మీ మా మన అందరి కోచింగ్ సెంటర్ ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. గతంలో డీఎస్సీ కోచింగ్ అంటే అవనిగడ్డ కాకినాడ హైదరాబాదు తదితర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి ఉండేదని ఇకపై అలాంటి ఇబ్బందులు లేకుండా సంకల్ప సిద్ధితో ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలన్న లక్ష్యంగా బస్సు ఎక్కి నేరుగా మన కోచింగ్ సెంటర్ కు వచ్చేటమేనని ఆయన చల్లని మాటని చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖల అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోండి - ఎంపీపీ మార్కపూడి గాంధీ



**పెనుగంచిప్రోలు,జనవరి 23 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోనివెంకటాపురం గ్రామపంచాయతీలో జరిగిన సూర్యఘర్ పథకం యొక్క విధివిధానాలను ర్యాలీ ద్వారా ఎంపీపీ, మార్క పూడి, గాంధీ మరియు ప్రభుత్వ అధికారులు ప్రజల కు వివరించారు ఈ పథకం 2 కిలోవాట్లుసామర్థ్యం గల సిస్టమ్‌లకు సోలార్ యూనిట్ ధరలో 60% మరియు 2 నుండి 3 కిలోవాట్లు సామర్థ్యం మధ్య సిస్టమ్‌లకు అదనపు సిస్టమ్ ఖర్చులో 40% సబ్సిడీని అందిస్తుంది. సబ్సిడీని 3 కిలోవాట్ల సామర్థ్యానికి పరిమితం చేశారు.ప్రస్తుత బెంచ్‌మార్క్ ధరల ప్రకారం, 1 కిలోవాట్లు సిస్టమ్‌కు రూ. 30,000, 2 కిలో వాట్లు సిస్టమ్‌లకు రూ. 60,000 మరియు 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ సిస్టమ్‌లకు రూ. 78,000 సబ్సిడీ. ఉంటుందని ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఉచితంగా పథకాన్ని అందించడం జరుగుతుందని ఎంపీపీ, గాంధీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూచి నరసయ్య, ప్రభుత్వ అధికారులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు,

# "పీఎం సూర్య ఘర్" పథకంతో ప్రతి ఇంట్లో నూతన "వెలుగులు" - కావూరి చైతన్య, సబ్ కలెక్టర్

● అజిత్ సింగ్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో "పీఎం సుర్య గర్ ముఫ్త్ బిజిలి యోజన స్కీం " పై అవగాహన ర్యాలీ.



**విజయవాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకం ద్వారా ప్రతి ఇంట్లో సరికొత్త వెలుగులు కలుగుతాయని ఎన్టీఆర్ జిల్లా సబ్ కలెక్టర్ కావూరి చైతన్య పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ ఆదేశాల మేరకు " పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన స్కీమ్" పై అజిత్ సింగ్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని 59వ డివిజన్లో గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సబ్ కలెక్టర్ చైతన్య మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ సిస్టం లను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకునే సదా అవకాశం కలిగిందన్నారు. ముఖ్యంగా ఈ సోలార్ సిస్టంల ఏర్పాటుకు సంబంధించి పీఎం సూర్య ఘర్ పథకం ద్వారా 30 వేల నుంచి 80 వేల రూపాయల వరకు సబ్సిడీ లభించడంతో పాటుగా బ్యాంకుల ద్వారా లోన్లు కూడా లభిస్తాయని సూచించారు. సోలార్ సిస్టం ద్వారా మనం వినియోగించే విద్యుత్ బిల్లుల భారం చాలావరకు తగ్గడంతో పాటు ప్రకృతి వనరులను కూడా ఆదా చేయవచ్చని వినియోగదారులకు వివరించారు. ప్రతి ఒక్కరూ పీఎం సూర్య ఘర్ పథకం యొక్క ఉపయోగాలను తప్పకుండా తెలుసుకోవాలని.. ప్రతి ఇంటిపై సోలార్ సిస్టంలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఏపీ సిపిడిసిఎల్ Dy.EE టి. నాగేశ్వరరావు మాట్లాడుతూ పీఎం సూరిగా ము త్తు పథకం ద్వారా ఒక కిలో వాట్స్ సోలార్ సిస్టం ఏర్పాటుకు రూ. 50,000 వరకు ఖర్చు అవుతుందని దీనిలో రూ. 30,000 వరకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. అలానే రెండు కిలో వాట్స్ కు లక్ష రూపాయలు అవుతుండగా దానికి రూ. 60,000 రాయితీ, 3 కిలో వాట్స్ అంతకన్నా ఎక్కువ కిలో వాట్స్ తీసుకున్న వారికి 78 వేల రూపాయల వరకు రాయితీలు ఇస్తున్నారని తెలిపారు. నిరుపేద ప్రజలకు రైతులతో పాటు ఈ సోలార్ సిస్టం లను ఏర్పాటు చేసుకునేందుకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా బ్యాంకు రుణాలు కూడా అందిస్తున్నారని వివరించారు. అనంతరం సింగ్ నగర్ విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం నుంచి సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా కార్యాలయం మీదుగా అమెరికన్ హాస్పిటల్, సింగ్ నగర్ దాబా కోట్లు సెంటర్, మాకినేని బసవ పున్నయ్య స్టేడియం వరకూ "పీఎం సూర్య ఘర్ " పథకం ఉపయోగాలు తెలిపేలా ప్ల కార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పలువురు వినియోగదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సోలార్ సిస్టం యొక్క ఉపయోగాలు గురించి వివరించిన కొంతమంది వినియోగదారులను అతిథులు సన్మానించారు. నార్త్ జోన్ తాసిల్దార్ సూర్యారావు, సింగ్ నగర్ ట్రాన్స్ కో ఏఈ డి. కిరణ్, సచివాలయ,రెవిన్యూ , విద్యుత్ శాఖ అధికారులు, లైన్ మెన్లు తదితరులు పాల్గొన్నారు.

# బోధన బోయిన ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుక






**గిద్దలూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** గిద్దలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఉయ్యాలవాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గిద్దలూరు మండల టీడీపీ నాయకులు ఉయ్యాల వాడ మాజీ సర్పంచ్ బోధనబోయిన గోపాలకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, అభిమానులు ఉయ్యాలవాడ ఎంపీయూపీ పాఠశాల నందు కేకు కటింగ్ చేసి ఘనంగా జరుపుకున్నారు. మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు,ఉపాధ్యాయులకు స్వీట్లు, చాకలెట్లు లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ టీడీపీ అధ్యక్షులు షేక్ మౌలాలి, నీటి సంఘము అధ్యక్షులు నారాయణరెడ్డి, మండల టీడీపీ యూత్ నాయకులు బోధనబోయిన అరుణ్ యాదవ్, సచివాలయం సిబ్బంది ,ఉపాధ్యాయులు, గ్రామ స్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు....



**పెనుగంచిప్రోలు,జనవరి 23 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో ఘనంగా విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగానిర్వహించారు,పెనుగంచిప్రోలు గ్రామంలో పాత సినిమా హాల్ సెంటర్ ఎన్టీఆర్ కాంస్య విగ్రహం దగ్గర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల వెంకట సీతారామయ్య ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగినాయి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన కేకును సీనియర్ తెదేపా నాయకులు ముండ్లపాడు ప్రసాద్ మాస్టారు కట్ చేసి అందరికీ పంచినారు, ఈ కార్యక్రమంలో మాదినేని వెంకట్రావు,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు,మండల బీసీ సెల్ అధ్యక్షులు,కొలిపాక బ్రహ్మం, రాష్ట్ర తెదేపా గౌడ సంఘం సభ్యులు కందిమళ్ళ హనుమంతరావు,జిల్లా మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ ఆజాద్,గ్రామ తెదేపా అధ్యక్షులు కొత్తపల్లి సతీష్ కుమార్,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లపునేని కొండ ,కొలిపాక నాగేశ్వర రావు, చింతల, పాండవులు,షేక్ సుభానీ,మండల ఎస్టి సెల్ నాయకులు గుగులోతు రమేష్ పెనుగొండ గోపాలరావు, పెనుగొండ రామారావు, ముసిబొయిన కృష్ణ కంభం చిరంజీవి, కంచి పోగు రవి కనపర్తి శ్రీను, చేని కొండ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 25 తేదీన రైతు మార్కెట్ పునః ప్రారంభం



**అమలాపురం,జనవరి 23 (వార్తాప్రభ) :** ఈ నెల 25వ తేదీ శనివారం ఉదయం 11 గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండు ఎదు- రుగా ఉన్న రైతుబజార్లును స్థానిక ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు వారి చేతుల మీదుగా పునః ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టరు ఆర్.మహేష్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక రైతు బజారును ఆయన సందర్శించి సౌకర్యాల కల్పన షాపులు ఏర్పాటు పునఃప్రారంభానికి సన్నద్ధత అంశాలను రికార్డుల ఆధా రంగా పరిశీలించి అధికా రులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత ఐదు సంవ త్సరాల క్రితం వివిధ కారణాలతో మూతపడిన ఈ రైతు బజారును పునరుద్ధర ణకు చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాలో రావుల పాలెం ఆత్రేయపురం, కొత్తపేట, ముమ్మిడివరం అయినవిల్లి, పి. గన్నవరం తదితర 8 మండలాలలో కూరగాయలు సాగు జరుగుతోందని ఆయా మండలాల నుండి కూరగాయలు పండించే 55 మంది రైతులే రైతు బజార్లో 55 షాపులు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.అదే విధంగా 15 షాపులు చేపలు,మూడు షాపులు చికెన్ మటన్ మాంసాహారం విక్రయాలు కొరకు కేటాయించడం జరిగిందని తెలిపారు. అలాగే గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులైన పచ్చళ్ళు తదితర స్వయం ఉత్పత్తుల విక్రయాలకు షాపులు కేటా యించడం జరిగిందన్నారు.అద్దె చెల్లింపు ప్రాతిపదికన రెండు కిరాణా దుకాణాలు కూడా రైతు బజార్ నందు ఏర్పాటు చేయడం జరు గుతుందన్నారు. విక్రయాలు నిర్వహించే వారికి మార్కెటింగ్ శాఖ ఎస్టేట్ అధికారి వారి ద్వారా గుర్తింపు కార్డులు జారీ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, రెవెన్యూ డివిజనల్ అధికారి కే.మాధవి, డిఆర్డిఏ పిడి శివశంకర్ ప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి బి వి రమణ, డీఎస్ఓ ఏ ఉదయ భాస్కర్,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి కే.విశాలాక్షి, జిల్లా సహకార అధికారి ఎస్. మురళీకృష్ణ కూరగాయల సాగు చేసే రైతులు తదిత రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకోండి

● ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోండి - ఎంపీపీ మార్కపుడి గాంధీ



**పెనుగంచిప్రోలు,జనవరి 23 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలం లోని వెంకటాపురం గ్రామ పంచాయతీలో గురువారం జరిగిన పశు వైద్య శిబిరాన్ని ఎంపీపీ మార్కపూడి,గాంధీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలందరూఉపయోగించుకోవాలని గ్రామాల్లో ఉన్నటువంటి ఆర్థిక వ్యత్యాసాలను ప్రభుత్వ పథకాల ద్వారా తొలగించుకోవచ్చని అర్హులైన ప్రతి ఒక్కరు కూడా ఈ పథకాలను ఉపయోగించుకొని ఆర్థికంగా ఎదగాలని ఎంపీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూచి, నరసయ్య డాక్టర్ పి అర్చన గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు..

# రాష్ట్రం నుంచి నారాయణ, చైతన్య విద్యా సంస్థలను తరిమి వేయాలి

● నారాయణను మంత్రి పదవి నుంచి తొలగించాలి. ● నారాయణ, చైతన్య విద్యా సంస్థలలో జరిగిన సంఘటనలపై న్యాయ విచారణ జరిపించాలి. ● ముఖ్యమంత్రి కి ● రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డా. పోతుల నాగరాజు డిమాండ్



**అనంతపురం,జనవరి 23 (వార్తాప్రభ) :** ప్రతి రోజు విద్యార్థుల ఆత్మహత్యలతో రాష్ట్రంలో నారాయణ, చైతన్య విద్యాసంస్థలు మృత్యువుకు కేంద్రాలుగా ఉన్నాయని రిజర్వేషన్ల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు డాక్టర్ నాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ చదువు కోసం, పిల్లల భవిష్యత్తు కోసం అని తల్లి తండ్రులు తమ కష్టాలను లెక్కచేయకుండా అప్పులు చేసి ఈ విద్యా సంస్థ లలో చేరిపిస్తే, ఇక్కడ పిల్లలకు చదువు కంటే అక్కడ వారు పెట్టే హింస ఎక్కువ అయినట్లు కనిపిస్తుందన్నారు. ప్రతి రోజు రాష్ట్రం లో ఎక్కడో ఒక చోట విద్యార్థులు ఆత్మహత్య లకు పాల్పడుతున్నారనీ,. ముక్యంగా తెలుగు రాష్టాలలో ఇది జరుగుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. మరి అధికారులు ఏమి చేస్తున్నారు..?, ప్రజాప్రతినిధులు ఏమి చేస్తున్నారు..? అని ఆయన ప్రశ్నించారు. ఈ విధంగా ఎంతో భవిష్యత్తు ఉన్న పిల్లలు ఇలా అర్ధాంతముగా జీవితాలను కోల్పోతూ ఉంటే, ఆ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కలలు కన్నా తల్లి తండ్రుల పరిస్థితి ఎలా ఉంటుంది..?, వారి కడుపు కోత ను ఎవరు తీరుస్తారు..?. సమాధానం చెప్పాలనీ నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ఆత్మహత్య లకు పూర్తి బాధ్యత ప్రభుత్వం దే అని, ఎందుకంటే వాటిని పర్యవేక్షణ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం దే అని, అనుమతులు ఇవ్వడం మాత్రమే కాదు, ఆ యాజమానికి రాష్ట్ర కేబినెట్ లో కూడా అవకాశం ఇచ్చారన్నారు.. ఇక అక్కడ జరుగుతున్న అక్రమాలకు ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి దాపురించినదనీ,. కేవలం వేలకు, వేలు ఫీజులను వసూలు చేయడం, కట్టని వారిని వేదించడం వల్ల పిల్లలు వారి బాధను ఎవరికి చెప్పుకోలేని పరిస్థితి లో ఇలా జీవితాలను ముగిస్తున్నారనీ నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. ఇది చాలా బాధ కరమైన విషయమని,. అందుకే నారాయణ ను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించి, పిల్లల ఆత్మహత్య లకు కారణం అయినా వారి పై హత్య కేసు ను నమోదు చేయాలని, మరణించిన విద్యార్థుల తల్లి తండ్రులకు ఒక కోటి రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని, ఆ విద్యా సంస్థ ల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు వైసీపీ ప్రముఖులు పరామర్శ



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామం లో ఇటీవల మరణించిన వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కారుమంచి రాంబాబు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు తిరువూరు వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త నల్లగట్ల స్వామిదాసు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో విస్సన్నపేట జడ్పీటీసీ సభ్యులు భీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి మాజీ ఎంపీపీ భూక్య రాణి , మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, ఎంపీటీసీ సభ్యులు చాట్ల మణి , వైసీపీ సీనియర్ నాయకులు గంటల నాగచారి దళిత నాయకులు శిరసాని ప్రకాష్ , గిరిజన నాయకులు దారావత్ శ్రీను, విస్సన్నపేట మండలంలోని పలు గ్రామాల నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# తాతకు తగ్గ మనవడు మన లోకేష్ బాబు



**విస్సన్నపేట,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో యువ గళం రథసారథి టిడిపి కార్యకర్తల సంక్షేమ నిధి సారధి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ ఎడ్యుకేషన్ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదిన ఉత్సవ మహో త్సవ వేడుకలను తిరువూరు నియోజకవర్గంలో అన్ని గ్రామాల తో పాటు కలగర గ్రామంలో కూడా భారీ ఎత్తున తెలుగు తమ్ముళ్లు జరిపారు . ఈ కార్యక్రమంలో తెలుగు యువత ఎన్టీఆర్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ మాటా ్లడుతూ విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు మనవడుగా లోకేష్ బాబు మంచి పేరు సంపాదించుకున్నారని ఆయన తెలి యజేశారు. తొలుత ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి పూలదండలు వేసి కొబ్బరికాయలు కొట్టి సుగంధాది పరిమళాలు వెదజల్లే సాంబ్రాణి ధూపంలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కేకు కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. అనిల్ మాట్లాడుతూ నారా లోకేష్ బాబు 20 13 వ సంవత్సరం నుండి తెలుగు దేశం పార్టీ యువజన విభాగానికి నాయకత్వం వహించడమే గాక హెరిటేజ్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలందించారని నాటి వైసీపీ ప్రభుత్వంలో ఎన్ని ఇబ్బందులు పెట్టిన వెనకడుగు వేయకుండా కుప్పం నుండి శ్రీకాకుళం వరకు నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి కార్యకర్తలలో మనోధైర్యాన్ని నింపి ఎండ అనక వాన అనక చలి అనక దేనిని లెక్కచేయకుండా తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి తన వంతు కృషి చేశారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గరిమెళ్ళ లోకేశ్వరరావు, గరికపాటి రాంబాబు దొడ్డ కృష్ణారెడ్డి తుమ్మలపల్లి సత్యం గరిమెళ్ళ వెంకటేశ్వరరావు అల్లాడ శ్రీను విస్సన్నపేట ప్రభుత్వాసుపత్రి డైరెక్టర్ మురుగుల ప్రసాద్ వేమన టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. పుట్రెల గ్రామంలో కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం శ్రీ మారెమ్మ అమ్మవారి సన్నిధిలో గాదె వెంకటేశ్వరరావు (జీవి రావు) ఆధ్వర్యంలో లోకేష్ బాబుకి ఆయురారోగ్యాలు బాగుండాలని రాష్ట్రంలో అందరూ ఆనందంగా ఉండాలని కోరుతూ అమ్మవారి ఆశీస్సులు కొరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల టిడిపి కార్యదర్శి అరిగే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పుట్రెల లో కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసు బాబు ధనుంజయ్ బెజవాడ నాని మారేష్ తదితరులు పాల్గొన్నారు. తెల్ల దేవరపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాయల నాగరాణి రాజా దంపతులు జిల్లా నాయకులు రాయల సుబ్బారావు తదితరులు భారీ ఎత్తున పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కొర్లమండ గ్రామంలో కే రాజా, నరసాపురం గోటేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు తాత కుంట్ల మేడ రాజశేఖర్ ఆర్ఎంపీ రంగారావు వి కృష్ణ ప్రసాద్ డి సాంబశివరావు ఏన్ టి వెంకటేశ్వరరావులు పాల్గొనగా మండల కేంద్రంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మగ్రిపోయిన వెంకటేశ్వరరావు( చిన్నోడు) ఆధ్వర్యంలో నైనానందకారంగా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు జరిగాయి. మండల టిడిపి అధ్యక్షులు మట్టా వేణుగోపాలరావు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) , జిల్లా మహిళా అధ్యక్షురాలు నాదెళ్ల నాగమణి, మండల మహిళా అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి జిల్లా నాయకులు ఆకుల రాధాకృష్ణ రామినేని రామారావు కిలారి అప్పారావు ఎం ప్రభాకర్ బహదూర్ భాష ఎం సుధాకర్ డి సత్యనారాయణ పలగాని మాధవరావు కేజీ స్వామి పి రామకృష్ణ ఏ మల్లి కొంగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సద్వినియోగం చేసుకోండి

● కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి,జనవరి 23 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని మాదాపూర్ వార్డ్ కార్యాలయంలో అధికారుల అధ్యక్షతన "మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం" ఈ నెల 26న ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న అభివృద్ధి పథకాలు – ఇందిరమ్మ ఇళ్లు,రేషన్ కార్డులు అమలు మరియు లబ్దిదారుల ఎంపిక కొరకు 21.01.2025 నుంచి 24.01.2025 వరకు ఏర్పాటు చేయనున్న ఇందిరమ్మ సభను పరిశీలించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్.అనంతరం ఆయన ప్రజలు ఎదురుకుంటున్న సమస్యలు, అధికారులు చూపిస్తున్న చొరవను అడిగి తెలుసుకున్నారు.. అధికారులు ప్రజలకు అర్థం అయ్యేలా తగు చర్యలు తీసుకుంటూ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా దరఖాస్తుల స్వీకరణ చేయాలసిందిగా సూచించారు.. ప్రజలు ఎలాంటి అధైర్యం లేకుండా వారికి ఉన్న సందేహాలను అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాల్సిందిగా కోరారు.. ఈ కార్యక్రమం గురించి అవగాహన లేని స్థానికులకు, తెలిసినవారు వెళ్లి వారికి తెలియజేసి,అర్హులైన లబ్ధిదారులను ఎంచుకునే క్రమంలో ప్రజలు కూడా తమ వంతు సాయం చేయాల్సిందుగా ఆయన కోరారు..మన వార్డ్ వద్దనే ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో పాల్గొని,దరఖాస్తులు ఇచ్చి లబ్దిదారులందరు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు..

# స్వాతంత్ర్య సమరవీరుల్లో అగ్రగన్యుడు నేతాజీ చంద్రబోస్ - కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 23 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సుభాష్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య సమరవీరుల్లో నేతాజీ చంద్రబోస్ అగ్రగన్యుడని కొనియాడారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా, భారతదేశ సైన్యాధిపతి వారి సేవలు మరువలేనివాన్నారు. ఈ కార్యక్రమంలో కొనేటి నర్సింహా రావు, తులసి, నాగిరెడ్డి, వీరేశం, గుబ్బల రమణ, రంగనాథ్, కుమ్మరి శంకర్, మల్లేష్ గౌడ్, శైలజ, పాటిల్, మురళి, సంతోష్, త్రిమూర్తులు, నాగార్జున, జగదీష్ చక్రి, పరుశురాం, డి రవి, సలోమి, తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ( పరాక్రమ దీవాస్) సందర్భంగా ఘన నివాళి

**ఘన నివాళి అర్పించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్**



**కూకట్ పల్లి,జనవరి 23 (వార్తాప్రభ):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి, దీనబంధు కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నేతాజీ చిత్రపటానికి బీజేపీ నాయకులు , కార్యకర్తలతో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను స్మరించుకుంటూ ఆయన జరిపిన సాయుధ పోరాటం ద్వారా భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చెయ్యాలని తలచిన వారిలో సుభాష్ చంద్రబోస్ ప్రముఖులని తెలిపారు, అంతేకాకుండా నేతాజీ జన్మదినాన్ని పరక్రమ దివాస్ గా జరుపుకుంటామని తెలుపుతూ, ఆయన జాతీయవాదం మరియు దేశభక్తికి ప్రతీక. ఆయన జీవితం అని గురించి, ఆయన చేసిన పనుల గురించి లేదా ఆయన మరణం గురించి చాలా విషయాలు మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి, బాలు యాదవ్, రమేష్, బిజవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్, నర్సింగ్ యాదవ్,గోపాల్ రావు,భూపాల్ రెడ్డి,రాజి రెడ్డి, చారి,నర్సింగ్ రావు, భాస్కర్ రెడ్డి,నరేష్,మురళీ,శ్రీకాంత్ యాదవ్,విజయ్, కళ్యాణ్, లలితా రెడ్డి, మమత, కవిత, రేణుక,బంటీ, పవన్,మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ జనవరి 23 (వార్తాప్రభ)** గురువారం రోజు పట్టణానికి విచ్చేసిన మందకృష్ణ మాదిగను సన్మానం ఎస్సీ వర్గీకరణ సన్నాహక సమావేశానికి ఆదిలాబాద్ జిల్లాకు వచ్చిన మందకృష్ణ మాదిగ ని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ఘనంగా సత్కరించారు.జిల్లాకు వచ్చిన మందకృష్ణ మాదిగ ఎమ్మెల్యే ఆహ్వాన మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కలిశారు.

# భారతదేశ కీర్తికిరిటాలలో నిలిచిపోయే పోరాటయోధుడు సుభాష్ చంద్రబోస్.

**- తాడిబోయిన ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతోత్సవం**



**శేరిలింగంపల్లి,జనవరి 23 (వార్తాప్రభ):** సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలు పురస్కరించుకుని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల భవిత సెంటర్ నందు (ఎం ఆర్ ఓ కార్యాలయము సమీపమున) ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పుష్పంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు.తదనంతరం విద్యార్థిని,విద్యార్థులకు నాటు పుస్తకాలు,పెన్నులు,పెన్సిళ్ళు,రబ్బర్ లు,పండ్లు,బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ మన భారతదేశ చరిత్ర పుటలలో కీర్తి కిరీటాలుగా నిలిచి పోయిన కొద్ది మంది నేతలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రముఖుడు.ఆయన 1897 సంవత్సరములో జనవరి 23వ తేదీన ఒరిస్సాలోని కటక్ పట్టణంలో ఒక సంపన్న కుటుంబంలో జన్మించాడు. నేతాజీ చురుకైన,తెలివైన విద్యార్థి.కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో ఐసీఎస్ 4వ స్థానంలో ఉత్తీర్ణుడయ్యాడు. బ్రిటీష్ ప్రభుత్వంలో వారి అదుపాజ్ఞలలో పనిచేయటం ఇష్టం లేక లండన్ లో ఐసీఈ ఉద్యోగానికి రాజీనామా చేసి స్వదేశానికి తిరిగివచ్చి గాంధీ నాయకత్వంలో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు.గాంధీజీ మొదలైన నాయకులందరూ అహింసా వాదంతో స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం సాగిస్తే,బోసు మాత్రము సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను తరిమి కొట్ట వచ్చునని నమ్మి ఆచరణలో పెట్టినటువంటి వాడు.భరతమాత దాస్య శృంఖలలో మ్రగ్గుతున్న భారతీయులకు అభయహస్తం అందించి నూతన ఉత్తేజాన్ని నింపి జాతీయ ఉద్యమం వైపు ప్రజలను ఆకర్షితులను చేసి బ్రిటిష్ వారికి సింహ స్వప్నం అయినారు.సహాయ నిరాకరణ ఉద్యమ సమయంలో గాంధీజీ నేతాజీ ని కలకత్తా నగరానికి పంపడం జరిగింది.అక్కడ దేశబంధు చిత్తరంజన్ దాస్ తో కలిసి స్వాతంత్ర్య సంగ్రామంలో చురుకైన పాత్ర పోషించడం జరిగింది.ఆయన జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగింది. రెండు పర్యాయాలు ఏ ఐ సీ సీ ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడ్డారు.ఆయన స్వాతంత్రోద్యమంలో 11 సార్లు జైలుశిక్ష అనుభవించారు. కలకత్తా నగర సీ ఈ ఓ గా, మేయరుగా,పత్రికా సంపాదకులుగా పనిచేయడం జరిగింది.నాకు రక్తం ఇవ్వండి – నేను స్వాతంత్ర్యం ఇస్తాను' అని నినదించి ప్రజలలో జాతీయవాదం పెంపొందించారు. ఆయన గాంధీ సిద్ధాంతాలతో విభేదించి'ఆలిండియా ఫార్వార్డ్ బ్లాక్' అనే రాజకీయ పార్టీని స్థాపించడం జరిగింది.ఆజాద్ హింద్ ఫౌజు'ను స్థాపించి ఆంగ్లేయులకు వ్యతిరేకంగా సాయుధ పోరాటం చేయడం జరిగింది.ఈ ఆజాద్ హింద్ ఫౌజును అగ్ర రాజ్యాలైన జర్మనీ, జపాన్, ఇటలీ,క్రొయేషియా, థాయిలాండ్,బర్మా,రష్యా మొదలైన దేశాలు గుర్తించడం జరిగింది. 1945 ఆగష్టు 18న తైవాన్ మీదుగా టోక్యోకు ప్రయాణిస్తుండగా విమాన ప్రమాదంలో ఆయన పరమపదించారు.ఆయన గొప్ప రాజనీతిజ్ఞుడు.దేశభక్తి పరాయణుడు.గొప్ప జాతీయవాది.జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ.జై హింద్ నినాదాన్ని అందించినవాడు.నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజంలో జరుగుతున్నటువంటి అవినీతి, అన్యాయాలు,అక్రమాలు, దురాచారాలు,అసాంఘిక కార్యకలాపాలకు వ్యతిరేకంగా పోరాడాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో భవిత సెంటర్ అధ్యాపకురాళ్ళు వెంకటరమణమ్మ,అబీదా మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఉమా చంద్రశేఖర్,వాణి సాంబశివరావు,పాలం శ్రీను, కృష్ణ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ జాతీయవాదం దేశభక్తికి ప్రతీక.

**బిజెపి ఇన్చార్జ్ ఎం రవి కుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి,జనవరి 23 (వార్తాప్రభ):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి,దీనబంధు కాలనీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన నేతాజీ చిత్రపటానికి బీజేపీ నాయకులు, కార్యకర్తలతో పూలమాలలు వేసి ఘనంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి ఇంఛార్జి మారబోయిన రవికుమార్ యాదవ్ నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను స్మరించుకుంటూ ఆయన జరిపిన సాయుధ పోరాటం ద్వారా భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుండి విముక్తి చెయ్యాలని తలచిన వారిలో సుభాష్ చంద్రబోస్ ప్రముఖులని తెలిపారు.అంతేకాకుండా నేతాజీ జన్మదినాన్ని పరక్రమ దివాస్ గా జరుపుకుంటామని తెలుపుతూ, ఆయన జాతీయవాదం మరియు దేశభక్తికి ప్రతీక.ఆయన జీవితం అని గురించి,ఆయన చేసిన పనుల గురించి లేదా ఆయన మరణం గురించి చాలా విషయాలు మనం తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వంశీ రెడ్డి,బాలు యాదవ్,రమేష్,బిజవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్,సీనియర్ నాయకులు పర్వతాలు యాదవ్, నర్సింగ్ యాదవ్,గోపాల్ రావు, భూపాల్ రెడ్డి,రాజి రెడ్డి,చారి, నర్సింగ్ రావు,నరేష్, మురళీ,శ్రీకాంత్ యాదవ్,విజయ్,కళ్యాణ్, లలితా రెడ్డి,మమత,కవిత,రేణుక, బంటీ,పవన్,కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ లోని సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో చర్చించి పరిష్కరిస్తా

**-కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్**



**శేరిలింగంపల్లి,జనవరి 23 (వార్తాప్రభ):** మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్ లో చేపట్టినటువంటి భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులను స్థానిక నాయకులు మరియు జలమండలి అధికారులతో కలిసి మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సంధర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ విలేజ్ లో చేపట్టినటువంటి భూగర్భ డ్రైనేజీ మరమ్మత్తు పనులను స్థానిక నాయకులు మరియు జలమండలి అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినదని, డ్రైనేజీ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేయడం జరిగినదనీ,మియాపూర్ డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీ,బస్తిలలో ఎలాంటి సమస్యలు వున్న తమ దృష్టికి తీసుకువస్తే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు,డ్రైనేజీ మంజీరా మంచినీటి సరఫరా కొరత వంటి తదితర సమస్యలపై అప్రమత్తంగా ఉంటామని, డివిజన్ పరిధిలోని ప్రతికాలనీలలో మౌళికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతు న్నామని, మియాపూర్ విలేజ్ ప్రజలకు,అందుబాటులో ఉంటూ రోడ్లు,డ్రైనేజి,మంచినీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని,పీఏసీ చైర్మన్ ఆరేకపూడి గాంధీ సహకారంతో డివిజన్ పరిధిలో మంజూరైన అభివృధి పనులను విడతల వారిగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల కృషి చేస్తామని శ్రీకాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ సునీత, వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య,స్థానిక నాయకులు మహేందర్ ముదిరాజ్,వజీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎగ్జిక్యూటివ్ మీటింగ్ లో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్

**సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, జక్కిడి శివచరణ్ రెడ్డి లకు సన్మానం**





**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తగూడెం, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి అధ్యక్షతన బుధవారం ఇందిరా భవన్ గాంధీ భవన్ జరిగిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిధులుగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్ లు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన జిల్లా అధ్యక్షులను వారికి జక్కిడి శివచరణ్ రెడ్డి పరిచయం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్ మాట్లాడుతు తన గెలుపులో సంహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షపదవిని హోదాగా కాకుండా ఒక భాద్యతగా భావించి రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీ భలోపేతానికి కృషి చేస్తానని, రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో, ఇతర ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కీలక భూమిక పోషించేలా చూస్తానని, యంగ్ ఇండియా కె బోల్ సీజన్ –5 లో ఎక్కువ మంది యువత తమ స్వరాన్ని వినిపించేలా చేస్తానన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది మాట్లాడుతు రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యూత్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన చీకటి కార్తీక్ ను, ఆయన బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ లు సురభి ద్వివేది, సయ్యద్ ఖలీద్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి లకు భద్రాద్రి రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపిన శాలువాలతో సన్మానించి సీతారాముల ఫోటో, ప్రసాదం అందించారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను ప్రారంభించిన - కార్పొరేటర్ నిహారిక గౌడ్



**జవహర్ నగర్, జనవరి,23:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 28వ డివిజన్ అయ్యప్ప కాలనీ లోని సిటిజన్ కాలనీ మజీద్ రోడ్ లైన్ మున్సిపల్ జనరల్ ఫండ్ 5లక్షల నిధులతో 130 మీటర్ ల అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులకు కార్పొరేటర్ కారింగుల నిహారిక గౌడ్ కొబ్బరి కాయ కొట్టి జెసిబి సహాయంతో పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్,బూడిద వెంకటేష్,బాషపల్లి రమేష్ చారి,కోట్ల చెన్నా రెడ్డి, వడ్డెర వేంకటేష్,మహేందర్ యాదవ్, ఎం మంజుల,రవి,ఎండి యూసుఫ్,విజయ లక్ష్మి, రాములమ్మ,లక్ష్మి,భరత్, రాము, కూర రాజు,వెంకటేష్, మరియు అంజి రెడ్డి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

# ప్రభుత్వ ఆఫీసుల్లో చీడపురుగులు!!

● పచ్చ పెన్ను పరువు తీస్తున్న లంచగొండీలు
● 10వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ఎస్.టీ.ఓ.



**పెద్దపల్లి/ రామగుండం: జనవరి 23 (వార్తాప్రభ ప్రతినిధి)** ప్రభుత్వ ఆఫీసుల్లో చీడపురుగులను చూసి ప్రజలు, సమాజం అసహ్యించుకుంటున్నది. పచ్చ పెన్ను పరువు తీస్తున్న లంచగొండీలు, కరప్షన్ వ్యవస్థ ఎప్పుడు సర్వనాశనం అవుతుంది అని కళ్ళు కాయలు కాసేలా చూస్తున్నారు. వివరాల్లోనికి వెళితే.... గురువారం రామగుండం ట్రెజరీ కార్యాలయంలో సబ్ ట్రెజరీ అధికారి మహేశ్వర్, తన సహ ఉద్యోగి పవన్... ప్రభుత్వ ఉపాధ్యాయుడుగా పదవీ విరమణ పొందిన ఆనందరావు వద్ద పదివేల రూపాయలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు చిక్కారు. వల పన్ని పట్టుకున్న అధికారులకు బాధితుడు ఆనందరావు కృతజ్ఞతలు తెలిపినట్లు సమాచారం. పెన్షన్ డబ్బుల నిమిత్తమై 10000 రూపాయల లంచం డిమాండ్ చేసిన ఎస్టీఓ లాంటి లంచగొండీలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులకు పట్టుబడుతూ ఉండడం పట్ల పలువురు తీవ్ర ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ....



**పేట్ బషీరాబాద్ జనవరి 23 (వార్తాప్రభ) :** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో "హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ" ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను గురువారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... సేవ కార్యక్రమాల నిర్వహణతో ఎందరికో స్పూర్తి గా నిలిచిన హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తుటే విజయ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు. రానున్న రోజుల్లో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి పదిమందికి సహాయం చేసే విధంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ కార్పొరేటర్ బాలాజీ నాయక్, 126 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు సయ్యద్ సాజిత్, హార్ట్ టూ హెల్ప్ రవి నాయక్, సామాజిక వేత్త మధుబాబు చికిలే, రాజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు...

**మేయర్ శాంతి కోటేష్ గౌడ్**





**జవహర్ నగర్, జనవరి, 23:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ప్రజా పాలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డి.డాకు నాయక్ తో కలిసి మేయర్ శాంతి కోటి గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ప్రజా పాలన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులకు, అర్హత కలిగిన వారికి తప్పకుండా చేరుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఎడ్ల శ్రీనివాసరెడ్డి, చింతల ప్రేమల శ్రీనివాస్, కుతాడి సాయి, బింగి లావణ్య సతీష్ గౌడ్, గొడుగు వేణు, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు, అధికారులు, మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, డివిజన్ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎడిటోరియల్

## వైసీపీ లో యాంటీ సెంటిమెంట్ భయం ?

విశాఖ వైసీపీ అధ్యక్షుడిగా ఎవరు పనిచేసిన ఎత్తి గిల్లడం లేదన్న యాంటీ సెంటిమెంట్ ఇపుడు చర్చకు తావిస్తోంది. పార్టీ అన్నాక ప్రెసిడెంట్ ఉంటారు. అయితే ప్రెసిడెంట్ కూడా అధికార పదవులు అందుకోవాలని చూస్తారు. వైసీపీ విషయంలో మాత్రం అలా జరగడం లేదని అంతా పెదవి విరుస్తున్నారు. వైసీపీ ఏర్పాటు అయ్యాక విశాఖ వైసీపీ ప్రెసిడెంట్ గా వంశీకృష్ణ శ్రీనివాస్ వ్యవహరించారు. కానీ ఆయన ఎమ్మెల్యేగా ఒక్కసారి కూడా గెలవకుండానే పార్టీని వీడాల్సి వచ్చింది. బలమైన సామాజిక వర్గం వెంట ఉంది, అర్థ బలం కూడా ఉంది. అయినా ఆయనను ఓటమి వరించింది. ఇక గుడివాడ అమర్నాథ్ ఆయన తరువాత వైసీపీ ప్రెసిడెంట్ అయ్యారు. కానీ ఆయనకు గాజువాక సీటు అయితే దక్కలేదు. పైగా ఆయన సైతం అనకాపల్లి ఎంపీగా పోటీ చేసి ఓటమి చవి చూశారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ కొంతకాలం వైసీపీ ప్రెసిడెంట్ గా చేసారు అయితే ఆయనకు కూడా ఏ మాత్రం కలిసి రాకపోగా ఆయన నియోజకవర్గంలోనే వర్గ పోరు ముమ్మరమై చివరికి ఆయన రాజకీయ జీవితంలో తొలిసారి ఓటమిని మూటకట్టుకున్నారు. అలాగే కోలా గురువులు వైసీపీ ప్రెసిడెంట్ అయ్యారు. ఆయన కూడా చట్ట సభలలో ఒక్కసారి కూడా అడుగు పెట్టలేకపోయారు. ఆఖరుకు ప్రెసిడెంట్ గా ఉన్నా కూడా తన సొంత నియోజకవర్గం టికెట్ ని సాధించుకోలేకపోయారు. ఇపుడు మరోమారు గుడివాడ వైసీపీ ప్రెసిడెంట్ అయ్యారు. ఆయన భీమిలీ కానీ గాజువాక కానీ కోరుకుంటున్నారు. వచ్చే ఎన్నికల్లో అక్కడ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. అయితే ఆయనను విశాఖకు ఏకంగా అరవై కిలోమీటర్ల దూరంలో ఉన్న చోడవరం నియోజకవర్గానిని ఇంచార్జిగా వైసీపీ అధినాయకత్వం ప్రకటించింది. దాంతో ఆయన వర్గీయులలో అసంతృప్తి మొదలైంది. విశాఖ జిల్లా ప్రెసిడెంట్ గా ఉన్న గుడివాడకి ఈ జిల్లాలో ఇంచార్జిగా చేయడానికి ఒక్క నియోజకవర్గమూ దొరకలేదా అని అంటున్నారు. పార్టీ అలా దూరంగా విసిరెసినట్లుగా చోడవరానికి పంపించడమేంటని గుస్సా అవుతున్నారు. గుడివాడది అయితే చెప్పుకోలేని బాధ అంటున్నారు. ఈ పరిణామాలు చూసిన వారు విశాఖ జిల్లా అధ్యక్ష పదవి వద్దే వద్దు అని అనేస్తున్నారుట. మొత్తానికి చూస్తే ఈ పదవిలోకి వచ్చిన వారికి ఇబ్బందులేనా అన్న చర్చ అయితే సాగుతోంది.

## సీఎం సహాయ నిధి పేదలకు పెన్నిధి.

### ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**ముదినేపల్లి జనవరి 23 (వార్తా ప్రభ)** ఈరోజు కైకలూరు నియోజకవర్గం, ముదినేపల్లి మండలం, ముదినేపల్లి ఎన్డీఏ కార్యాలయం నందు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్,శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు గారు వైద్యం నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుంచి మంజూరైనా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, సీఎం సహాయనిధి పేదలపాలిటి పెన్నిధి అని అన్నారు. లబ్ధిదారులు ముదినేపల్లి మండలం, ముదినేపల్లి గ్రామస్థులు తంటేపూడి వందన కుమారి కి రూ.1,62,000/- ఒక లక్ష అరవై రెండు వేల రూపాయలు. ఈ కార్యక్రమలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం, జనవరి 23(వార్తా ప్రభ ప్రతినిధి):-** కొండపల్లి పట్టణంలోని డాక్టర్ మోహన రావు మెమోరియల్ ట్రస్ట్ హాస్పిటల్ రజతోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెల 25న హాస్పిటల్ ఆవరణలో ఉచిత వైద్య పరీక్షల శిబిరం నిర్వహించనున్నట్లు డాక్టర్ మామిడి సీతారామారావు, డాక్టర్ మామిడి రత్నమోహన రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరాన్ని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ యలమంచిలి రాజారావు, ప్రముఖ లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ సూరపనేని సుధాకర్ ప్రారంభిస్తారన్నారు. బోన్ డెన్సిటోమెట్రీ - ఎముకల్లో సాంద్రత (మహిళలకు ప్రత్యేకం), షుగర్, సీరమ్ క్రియాటిన్, కొలెస్ట్రాల్, ఈసీజీ పరీక్షలు చేయనున్నట్లు చెప్పారు. శిబిరంలో వైద్య సేవలు పొందే వారు శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోపు 9000328353, 0866 - 2872860 నంబర్లకు

# సూక్తి రత్నావళి

ప్రవాహానికి ఎదురీదు
చేప తీరు గమనించు
దైనందిన జీవితంలో
కష్టాలను ఎదురించు
నింగిలోన విహరించే
నీటిలోన జీవించే
పక్షులను పరీక్షించు
జీవన విధానం గాంచు
కూత వేయు కోడిపుంజు
చురుకుదనం వీక్షించు
బద్ధకాన్ని దులుపుకుని
మెరుపులాగ జీవించు
భూమి పొరలు చీల్చుకొచ్చు
విత్తు స్ఫూర్తి స్వీకరించు
చీకట్లో దూసుకొచ్చు
రవి కిరణమై కన్పించు
సృష్టి నేర్పే పాఠాలు




బ్రతుకులో గుణపాఠాలు
గైకుంటే బహు మంచిది
పెద్దల సూక్తి రత్నాలు

**గద్వాల సోమన్న,**
9966414580

# రానున్న రోజుల్లో నారా లోకేష్ సీఎం కావాలి

### పేరాబత్తుల రమణ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు





**విజయవాడ పశ్చిమ జనవరి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** రానున్న రోజుల్లో చంద్రబాబు తర్వాత యువ నాయకుడు నారా లోకేష్ ముఖ్యమంత్రి కావాలని 48 వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పేరాబత్తుల రమణ ఆకాంక్షించారు. గురువారం చిట్టినగర్ సెంటర్లో పేరా బత్తుల రమణ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ 42వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ప్రజలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేరాబత్తుల రమణ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నారా లోకేష్ ఉన్నారని కొనియాడారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్న లోకేష్ రాష్ట్ర మంత్రిగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలుకు కృషి చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాద్ చిన్ని, తెలుగుదేశం నాయకులు బుద్ధ వెంకన్న, ఎంఎస్ బేగ్, నాగుల్ మీరా నాయకత్వంలో తాము 48వ డివిజన్లో నారా లోకేష్ జన్మదిన వేడుకలు పండుగలా నిర్వహించుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ తెలుగుదేశం నాయకులు ఎస్కే నాగూర్, ఎండి అక్బర్, ఉప్పాడి రాము, చొక్కర అప్పారావు, ముచ్చిపల్లి శ్రీను, ఎస్.కె సుభాని, పిళ్ళా వెంకన్న, గూడేల రాంబాబు, తుపాకుల రామకృష్ణ, ఎస్కే నూర్మి, ఎస్.కె ఖాజా, రాయన రాజా, పేరాబత్తుల వీరకుమార్, తెలుగు మహిళ నాయకురాళ్ళు పేరాబత్తుల రాజేశ్వరి, వీర్ల వెంకట రమణమ్మ, రాయన వాణి తదితరులు పాల్గొన్నారు.

# బెనిఫిట్ మెడికల్ బజార్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఉచితంగా ప్రోటీన్ పౌడర్ పంపిణీ

- చిన్నారులకు,పెద్దలకు ఉచితం వైద్య పరీక్షలు
- గ్యాస్ నివారణకు ఉచిత టానిక్కులు,పొల్యూషన్ నివారణ మాస్కులు అందజేత
- వినియోగదారులతో కిటకిటలాడిన బెనిఫిట్ మెడికల్ బజార్

**విజయవాడ పశ్చిమ జనవరి 23 : (వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనిస్థానిక విద్యాధరపురం సితార సెంటర్ వద్ద ఉన్న బెనిఫిట్ మెడికల్ బజార్ ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా వందలాది మందికి ఉచితంగా ప్రోటీన్ పౌడర్ ను, అందించారు. అలాగే చిన్నారులకు,పెద్దలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్యాస్ నివారణ టానిక్, మాస్కులను కూడా ఉచితంగా అంద చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో బెనిఫిట్ మెడికల్ బజార్ ప్రొప్రైటర్ తాతా వెంకట సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ స్థానికంగా విద్యాధరపురం, భవానిపురం,కొండ ప్రాంతాల ప్రజలకు అతి తక్కువ ధరకు మెడిసిన్స్ అందజేయాలన్న లక్ష్యంతో తాము బెనిఫిట్ మెడికల్ బజార్ ను ఇక్కడ నెలకొల్పడం జరిగిందన్నారు. అలాగే తమ రెండేళ్ల వార్షికోత్సవం సందర్భంగా కస్టమర్లకు ఉచితంగా బలవర్ధకమైన ప్రోటీన్ పౌడర్ ను, గ్యాస్ నివారణ టానిక్, ఫేస్ మాస్కులను అంద చేశామని చెప్పారు. అలాగే గురువారం తొలి వందమంది వినియోగదారులకు వెండి పువ్వులను అందజేసినట్లు చెప్పారు. ప్రజలకు మంచి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కేవలం 10 రూపాయల నామమాత్రపు ఫీజుతో నిపుణులైన ఎంబిబిఎస్ డాక్టర్లచే



వైద్య సేవలను అందజేస్తున్నట్లు సుబ్రమణ్యం వివరించారు. తాము అందజేస్తున్న సేవలను వినియోగించుకోవాలని స్థానిక ప్రజలను కోరారు. హోల్ సేల్ వ్యాపారులు కూడా ఇవ్వలేని తక్కువ ధరలకు మంచి మెడిసిన్స్ ను తాము ప్రజలకు అందజేస్తున్నట్లు సుబ్రమణ్యం వివరించారు. పేద మధ్యతరగతి ప్రజలకు మెడిసిన్స్ ధరలు అందుబాటులో ఉండేలా తన వంతు సేవలను అందజేస్తున్నట్లు ఆయన చెప్పారు. కాగా గురువారం బెనిఫిట్ మెడికల్ బజార్ వినియోగదారులతో కిటకిటలాడింది.

# హనుమంతారాయ చేపలమార్కెట్ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన బీజేపీ యువ నాయకులు పోతిన అవినాష్





**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని 53 వ,డివిజన్ హనుమంతరాయ చేపలమార్కెట్, పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను గురువారం బిజెపి యువ నాయకులు పోతిన అవినాష్, జనసేన 53వ డివిజన్ నాయకులు రేఖపల్లి శ్రీనుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పోతిన అవినాష్ మాట్లాడుతూ హనుమంతరాయ చేపలమార్కెట్ కాంప్లెక్స్ మరియు షెడ్లలో వ్యాపారస్తులు పడుతున్న అనేక ఇబ్బందులు మరియు కాంప్లెక్స్ పరిధిలో మరమ్మత్తుల పనుల గురించి పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) దృష్టికి తీసుకువెళ్ళగా ఆయన సత్వరమే సమస్య పరిష్కారానికి మునిసిపల్ అధికారులను ఆదేశించారు. శాసనసభ్యుల వ్యక్తిగత కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ మరియు నగరపాలకసంస్థ జోనల్ కమిషనర్ కీర్తన, ఈఈ వెంకటేశ్వరరెడ్డి మరియు ఇతర అధికారులతో పాటు నేను కూడా వ్యక్తిగతంగా అభివృద్ధి పనులు పరిశీలించారు. కాంప్లెక్స్ బిల్డింగ్ కు రంగులు, డ్రైనేజీ వ్యవస్థ, షెడ్లలో ఎత్తుపల్లాలుగా ఉన్నటువంటి వాటిని సరిచెయ్యడం, కామన్ ఏరియాలలో సాయంత్రం నుంచి ఉదయం వరకు లైట్స్ వెలిగించడం జరుగుతుంది. ఇలా అనేక అభివృద్ధి పనులను చేయిస్తునందుకు శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ చౌదరికి, నగరపాలకసంస్థ ఉన్నతాధికారులకు పోతిన అవినాష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, మోహిద్దీన్, ఆర్కే, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

### అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ ఆండ్రాజు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

# ఘనంగా మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు.

**కలిదిండి జనవరి 23 (వార్తా ప్రభ)** .ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో నారా లోకేష్ ముఖ్య భూమిక పోషించారని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అండ్రాజు శ్రీనివాసరావు తెలిపారు. ఏలూరు జిల్లా,కలిదిండి మండలం,మట్టగుంట గ్రామంలో నారా లోకేష్ 42వ జన్మదిన సందర్భంగా కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అండ్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ,గత వైయస్ జగన్మోహన్ రెడ్డి దుర్మార్గ పాలనపై నారా లోకేష్ అనేక ప్రజా పోరాటాలు చేసి,యువగలం పేరుతో పాదయాత్ర ప్రారంభించి, 226 రోజులు పాటు 3132 కిలోమీటర్ల సుదీర్ఘ పాదయాత్ర చేసి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ,ప్రజలను చైతన్యవంతులను చేసి అన్ని సామాజిక వర్గాల సమస్యలను తెలుసుకుని కూటమి ప్రభుత్వం ఏర్పడడంలో నారా లోకేష్ పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మట్టగుంట అభివృద్ధి కమిటీ చైర్మన్ అండ్రాజు దుర్గారావు,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు,



కూటమి నాయకులు నల్లమోతి వెంకటేశ్వరరావు,తిరుమాని గోపాలకృష్ణ,రేవు గణపతి, తిరుమలశెట్టి ఈశ్వరపరసరాముడు,కోకా తాతయ్య,దున్నా సత్యనారాయణ,వాతాడి సత్యనారాయణ,పొన్నాల కొండలరావు,తిరుమాని చిన్నికృష్ణ,కోపనాతి శీను,కొల్లాటి గోకనేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళు లర్పించిన ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్.



**కైకలూరు జనవరి 23 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం,కైకలూరు మండలం,ఆటపాక గవర్నమెంట్ హైస్కూలు లో తెలుగు యువత ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధులు - అజాద్ హింద్ ఫౌజ్ దళపతి " నేతాజీ సుభాష్ చంద్రబోస్ "127 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు,నియోజకవర్గ టిడిపి పరిశీలకులు మెంటే పార్థసారథి,నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహ రావు,కో-కన్వీనర్ తేరా రమేష్ బాబు,రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు(రాజీ), తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్(బాబి), తెలుగుదేశం పార్టీ నాయకులు బూరుబోయిన శ్రీనివాసరావు,వరహాపట్నం మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాసరావు,గడిదేశి విజయ్ కుమార్,భలే చిరంజీవి,తులసి పూర్ణ, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి శుభాకాంక్షలు తెలిపిన టీమ్ టిడిపి కుటుంబసభ్యులు



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సైకో పరిపాలన సాగించిన గత ప్రభుత్వాన్ని గద్దె దించడానికై నడుం కట్టి, యువగళంతో యువగర్జన చేసి ఆంధ్రప్రదేశ్ అంతటా పాదయాత్ర సాగించి రైతులు, రైతు కూలీలు, విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగులు, వ్యాపారస్తులు, మహిళలు యావత్ ప్రజానికంతో మమేకమై వారి కష్టాలను తెలుసుకొని పరిష్కారం దిశగా ఆలోచించి పార్టీకి దశ దిశను చూపించినటువంటి యువగళం రథసారథి, యువ నాయకుడు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటి మరియు విద్య శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం వైభవంగా నిర్వహించారు. సంధర్భంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్ సారధ్యంలో ఆయన కార్యాలయం లో కేక్ కటింగ్ చేసి టీమ్ టిడిపి కుటుంబసభ్యులు.నారా లోకేష్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## విఎంసి జారీ చేసిన పట్టా రిజిస్ట్రేషన్ గడువు జనవరి 31 వరకు





**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల నూతన భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ నందు పాయకాపురం కాలనీస్ , కొత్త రాజరాజేశ్వరి పేట ప్రాంతాలవారికి గతంలో విజయవాడ నగర పాలక సంస్థ వారు జారీ చేసిన పట్టాను రిజిస్ట్రేషన్ చేసేందుకు ఈనెల 31 చివరి తేదీ అని ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ తెలిపారు. పాయకాపురం కాలనీస్, కొత్త రాజరాజేశ్వరి పేట లో 10 సంవత్సరాలు కంటే ఎక్కువగా నివసిస్తున్న వారు విజయవాడ నగరపాలక సంస్థ వారు జారీ చేసిన పట్టా ఇంకా నూ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ కానీ వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేవలం గజం 100 రూపాయలకే రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రధాన కార్యాలయంలో నూతన భవనం లోని గ్రౌండ్ ఫ్లోర్ నందు జరుగుతుందని, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వారు తమతో పాటు ఇంటి పట్టా, లింక్ డాక్యుమెంట్స్, యజమాని ఆధార్ కార్డ్, ఇంటి పన్ను రసీదు, ఇద్దరు సాక్షులు వారి ఆధార్ కార్డుల తో ఇళ్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయగలరని కమిషనర్ తెలిపారు.

## జనసేన పార్టీ 42 వ,డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**భారత స్వాతంత్ర్య సమర యోధుడుఆజాద్ హింద్ పౌజు వ్యవస్థాపకులు సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు గురువారం జనసేన పార్టీ 42 వ,డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడాలనించిన ధీరుడు, మీరు రక్తాన్నిఇవ్వండి మీకు దేశాన్ని ఇస్తానని పిలుపునిచ్చిన మహనీయుడు భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ సుభాష్ చంద్రబోస్ ధీరత్వాన్ని కొనియాడారు. ఆ మహనీయుడికి నివాళులు అర్పించే భారతీయులు ఆయన త్యాగాలు మరవరాదన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి అనూషతో పాటుగా జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కేతనకొండ సూర్య ఘర్ అవగాహన ర్యాలీ



**ఇబ్రహీంపట్నం, జనవరి 23 (వార్తా ప్రభ ప్రతినిధి):-** కేతనకొండ గ్రామంలో సూర్య ఘర్ పథకంపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పంచాయతీ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పథకం ఉపయోగాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై అవగాహన కల్పించారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షురాలు పయ్యావుల జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి మౌనిక,నాయకులు రాము, లేపాక్షి రావు తదితరు పాల్గొన్నారు.

# నేషనల్ స్కూల్ గేమ్స్ సేపక్ తాక్రా యు-14 బాలబాలికల టోర్నమెంట్ 2024-2025

● 24 నుండి 27 వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పటమట (బాలురు) వేదిక ● పటమట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 24 నుండి 27 వరకు నిర్వహణ ● టోర్నమెంట్ లో పాల్గొనేందుకు విజయవాడ చేరుకున్న 12 రాష్ట్రాల జట్లు ● స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు

**విజయవాడ తూర్పు జనవరి 22 ( వార్త ప్రభ ప్రతినిధి )** 68 వ నేషనల్ స్కూల్ గేమ్స్ సేపక్ తాక్రా యు-14 బాలబాలికల టోర్న మెంట్ 2024-2025ను ఈ నెల 24 నుండి 27 వరకు కేబీసీ జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్ పటమటలో జరుగుతాయని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు గురువారం తెలిపారు.. ఈ సందర్భంగా పటమట స్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏపీ కార్యదర్శి భానుమూర్తి రాజు పాత్రికేయులతో మాట్లాడుతూ ఫ్లడ్ లైట్స్ వెలుగులో టోర్నమెంట్ నిర్వహణ, రెండు ఫ్లడ్ లైట్ కోర్టులతో సహా మొత్తం నాలుగు కోర్టులు సిద్ధం ఇందుకోసం సన్నద్ధం చేశారన్నారు. ఇందుకోసం విజయవాడ నగరం ఆతిధ్యం




ఇవ్వడానికి సిద్ధం గా ఉందన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, ఉమ్మడి కృష్ణాజిల్లా శాఖ సంయుక్తంగా ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నాయన్నారు. 12 రాష్ట్రాలు పాల్గొనే ఈ టోర్నమెంట్ కోసం నాలుగు కోర్టులు సిద్ధం గా ఉన్నాయన్నారు. దీనిలో ఫ్లడ్ లైట్లతో కూడిన రెండు కోర్టుల్లో లీగ్ కమ్ నాకౌట్ పద్ధతిలో మ్యాచ్ లు నిర్వహిస్తున్నారన్నారు. మైదానంలో 12 రాష్ట్రాలకు చెందిన టీమ్స్ ప్రాక్టీస్ ను ప్రారంభించాయన్నారు. పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి. విజయరామ రాజు, సమగ్రశిక్షా రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టోర్నీ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

## రాష్ట్ర మంత్రి లోకేష్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం





**విజయవాడ పశ్చిమ జనవరి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** దేశభక్తి మహనీయులు,రాజకీయ నాయకుల, పుట్టినరోజు, జయంతి వేడుకలు చేసుకోవడం,కేక్ కట్ చేయడానికి భిన్నంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు సందర్భంగావృద్ధాశ్రమంలోని వారికి పట్టెడన్నం పెట్టి నూతన వరవడికి శ్రీకారం చుట్టిన ప్రముఖ న్యాయవాది పిల్లా శ్రీనివాసరావు( పి సి) తన ప్రత్యేక్షతను చాటారు.రాష్ట్రవ్యాప్తంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆయనకు వృద్ధుల ఆశీస్సులు కూడా ఉండాలన్న లక్ష్యంతో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ప్రముఖ లాయర్, టిడిపి సీనియర్ నాయకులు పిళ్ళా శ్రీనివాసరావు వెల్లడించారు. రానున్న కాలంలో లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం, పార్టీ సుభిక్షంగా ఉండాలని ఆశా భావం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కబేళా ప్రాంతంలో ఉన్న ఆశీర్వాద్ ట్రస్ట్, వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు పిళ్ళా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని, అందులో భాగంగా వృద్ధుల యొక్క ఆశీర్వచనం నారా లోకేష్ కు ఉండాలన్న లక్ష్యంతో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అన్నదాన కార్యక్రమంలో వృద్ధులు సంతృప్తిగా భోజనం చేసి లోకేష్ ను ఆశీర్వదించారని తెలిపారు. లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం, పార్టీ అభివృద్ధి చెందాలన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బెవర సుధాకర్, బోర కనకారావు, నాగోతి వాసు, బొడ్డు వాసు, మాకిన సత్యనారాయణ, గూడేల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## కానూరు గ్రామంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**మచిలిపట్నం జనవరి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** కానూరు గ్రామంలో గురువారం కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామ ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని విదేశాల నుండి భారీ పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ తీసుకువస్తున్నారు అని అన్నారు. విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెంపొందించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తూ నూతన ఉద్యోగాలను సృష్టిస్తున్నారని అన్నారు. నారా లోకేష్ రాష్ట్రంలో అన్ని పాఠశాలలో పేరెంట్స్ డే నిర్వహిస్తూ విద్యా శాఖలో ఒక్క నూతన వరవడిని సృష్టించారని అన్నారు. మంత్రి లోకేష్ రాష్ట్రంలో పెట్టుబడులకు వివిధ సాఫ్ట్వేర్ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీతా రాము, బొమ్మిడి పెద్ద ఏడుకొండలు, గోపు వెంకటరమణ ,బొమ్మిసెట్టి నాని, గోకు నాగేష్ కుమార్, నాగ మహేష్ కుమార్, కొక్కిలిగడ్డ గోపాలకృష్ణ ,మోకారాజు, బొట్ల సాయి, రాజేష్, జి విజయ్ కుమార్, అడ్డాల కన్నయ్య, వెంకన్న, సిద్ది రెడ్డి బుచ్చే శ్వరరావు, జొన్న బ్రహ్మం, గుమ్మడి ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

## కైకలూరులో రోడ్డుపైన ఆక్రమణలు తొలగింపునకు నిర్ణయం.




**కైకలూరు జనవరి 23 (వార్తా ప్రభ)** కైకలూరు టౌన్ నందు ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలని, ఉద్దేశంతో ఈ రోజు ఎమ్మార్వో ఆఫీస్ నందు కోఆర్డినేసషన్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మెయిన్ రోడ్ మీద గురి అయ్యిన ఆక్రమణలు గుర్తించి,వాటిని యుద్ధప్రాతిపదికిన తొలగించాలని నిర్ణయించడం జరిగింది.దీనిలో భాగంగా రేపు అన్ని డిపార్ట్మెంట్స్ సిబ్బంది,రోడ్ పైన ఎంత మేరకు ఆక్రమణలు గురి అయ్యినవి గుర్తించి,వాటిని తొలగించాలని నిర్ణయిచడం జరిగింది.ఈ కోఆర్డినేటర్ మీటింగ్ నందు ఎమ్మార్వో , ఎంపీడీవో, టౌన్ సీఐ పి.కృష్ణ, ఎస్సై వెంకట్ కుమార్, పంచాయతీ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## గుండెపోటు సమయంలో గోల్డెన్ అవర్ కీలకం

● మెడికల్ సూపర్డెంట్ ఆశాలత
● సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం

**మచిలిపట్నం జనవరి 23( నేటి మన దేశమ్ ప్రతినిధి)** గుండెపోటుకు గురైన వ్యక్తికి చేసే ప్రధమ చికిత్స సిపిఆర్ గోల్డెన్ అవర్ అత్యంత కీలకమని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపర్నెంట్ ఆశాలత అన్నారు. మచిలీపట్నం గురువారం గవర్నమెంట్ హాస్పటల్ నందు నూతనంగా స్కిల్ ల్యాబ్ ను మెడికల్ సూపర్డెంట్ ఆశాలత అనస్తీషియా డిపార్ట్మెంట్ నందు ప్రారంభించారు. స్కిల్ ల్యాబ్ యొక్క ముఖ్య ఉద్దేశం సిపిఆర్, హృదయ శ్వాస కోస పునర్జీవనం పై ప్రజలలో అవగాహన కలిగించడం. గుండెపోటుకు గురైన వ్యక్తి కి గోల్డెన్ అవర్స్ టైం లో (సిపిఆర్) నిర్వహించి ప్రాణాపాయం నుంచి తప్పించడం. హృదయ శ్వాస కోస పునర్జీవనం. నూతనంగా ప్రారంభించబడిన సిపిఆర్ కార్యక్రమం ను ప్రతి మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు అనస్తీషియా హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ అధికారి ఎం శ్రీనివాస్ పర్యవేక్షణలో ప్రజలకు అవగాహన కల్పించబడును. హృదయ శ్వాస కోస పునర్జీవనం పై మొదటి దఫాలో ఆసుపత్రి సిబ్బందికి సిపిఆర్ పై తర్ఫీదు ఇవ్వబడును. రెండవ దశలో గుండెపోటు గురైన సమయంలో వ్యక్తి మరణపాయం నుండి తప్పించుకోవడానికి ఇచ్చే శిక్షణ పై ఆసక్తి ఉన్న ప్రజలకు శిక్షణ ఇస్తామని సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ ఆశలత తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వజన ఆసుపత్రి ఆర్ఎంవో డాక్టర్ నిరంజన్, డిప్యూటీ సూపర్డెంట్ భరత్ సింగ్ నాయక్, శ్రీనివాస్, మెడిసిన్ పీడియాట్రిక్ ఆర్తో అనస్థిషియా డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**లోకేష్ అంటే ఒక రాజకీయ మలుపు ప్రభంజనం**

**తెదేపా రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఫతాఉల్లాహ్**



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ఐటి , విద్యాశాఖ మంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గణపతి రావు రోడ్డు లోని ఖిద్ మత్ కార్యాలయంలో గురువారం ఉదయం ఉదయం ఘనంగా జరిగాయి.వందలాది కార్యకర్తల మధ్య జై లోకేష్ అనే నినాదాలు హోరెత్తిన సమయం లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఫతావుల్లా కేక్ కట్ చేశారు. కార్యకర్తలు ఉత్సాహంతో బాణాసంచా కాల్చి జై నారా లోకేష్ జై జై నారా లోకేష్ అని నినదించారు. అనంతరం వందలాది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమన్ని ఉద్దేశించి మొహమ్మద్ ఫతావుల్లా ప్రసంగిస్తూ నారా లోకేష్ ఒక పేరు కాదు ఒక సంచలనం అని తెలుగు ప్రజల భవిష్యత్తు నారా లోకేష్ అని అన్నారు. నారా లోకేష్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడే నాయకుడన్నారు .నారా లోకేష్ ఐటీ శాఖ మరియు విద్యా శాఖ మంత్రిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధికు తోడ్పడుతున్న నాయకుడన్నారు వేల కిలోమీటర్లు యువ గళం పేరుతో పాదయాత్ర చేసి రాష్ట్ర మొత్తం ప్రజలు ఏ సమస్యలతొ బాధపడుతున్నారో అలాగే ఈ రాష్ట్రానికి ఎటువంటి అభివృద్ధి కావాలో పూర్తిగా అవగాహన కల్పించుకొని తెలుగు ప్రజల హృదయాలను గెలుచుకున్నారన్నారు నారా లోకేష్ ను ప్రజలు మరింత ఉన్నత స్థానంలో చూడాలని అనుకుంటున్నారని మొహమ్మద్ ఫతావుల్లా అన్నారు. 54 వ డివిజన్ కార్పొరేటర్ అర్షద్ మాట్లాడుతూ నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా మాట్లాడుతూ నారా లోకేష్ సమాజంలొ మహిళల గౌరవాన్ని పెంచుతూ మహిళలు వారి కాళ్లపై నిలబడేటట్టు ప్రోత్సహిస్తున్న నాయకుడన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో మహిళలకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా మహిళలకు బాసటగా నిలబడిన నాయకుడు నారా లోకేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం మైనారిటీ సెల్ అధ్యక్షులు రజావుల్ల, మైనారిటీ నాయకులు అబ్దుల్ సత్తార్, సయ్యద్ కరిముల్లా , ప్రసంగించారు .ఈ కార్యక్రమంలో తమేం అన్సార్ 55 డివిజన్ అధ్యక్షుడు జహెద్ సయ్యద్ ఇమ్రాన్, ఓల్డ్ ట్రాక్టర్ పార్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ చాంద్, హబీబ్, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగలపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

**ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నేతలు గొల్లపల్లి శ్రీనివాస్**



**కలువాయి జనవరి 23 (వార్త్రప్రభ)** కలువాయి మండలం వెరుబొట్ల పల్లి గ్రామంలో మాదిగ యువకుల పై ఈనెల 18 న దాడి విషయం లో మాదిగలకు సరైన న్యాయం చేయలేదని మాదిగల పై దాడి చేసిన వారిని ఇప్పటి వరకు అరెస్ట్ చేయక పోవడాన్ని నిరసిస్తూ గురువారం దర్నా చేపట్టిన ఎమ్మార్పీస్ ఎంఎస్పి నేతలు ఈ సందర్భంగా ఎంఎస్ఎఫ్ జాతీయ నాయకులు గొల్లపల్లి శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సూరిపాక ఉదయ్ కృష్ణ మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు పందిటి అంబేద్కర్ మాదిగ ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మంద పెంచలయ్య మాదిగలు మాట్లాడుతూ మాదిగల పై దాడి చేసిన వారిని



తక్షణమే అరెస్ట్ చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని మరియు మాదిగ యువకుల పై పెట్టిన అక్రమ కేసులు వెంటనే వెత్తి వేయాలని డిమాండ్ చేశారు.లేదా మాదిగలకు న్యాయం జరగనిపక్షాన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాలలతో పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నియోజకవర్గ ఇన్చార్జీ చింతగుంట అంకయ్య మాదిగ మండల బీజేపీ సీరియర్ నాయకులు దండు పెంచలయ్య ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జీ దండు భార్గవ్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు యూపి నరసయ్య మాదిగ మల్లెం కొండయ్య రవి మండల టి డి పి ఎస్సి సెల్ అధ్యక్షులు యస్ నరసింహులు కె సురేష్ ఎన్ నరసింహులు మండలంలోని మాదిగ పెద్దలు వెరుబొట్ల పల్లిలోని మాదిగ యువకులు మహిళలు పెద్ద ఎత్తున తదితరులు పోల్గొన్నరు.

## బిల్లుల చెల్లింపునకు చర్యలు- జిల్లా కలెక్టర్



**మచిలిపట్నం జనవరి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక సమావేశపు మందిరంలో ఆయన గ్రామీణ నీటి సరఫరా (ఆర్ డబ్ల్యూ ఎస్) అధికారులతో పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సౌకర్యం ఏర్పాటుకు పైపు లైన్ నిర్మాణం, మైక్రో ఫిల్టర్ల ఏర్పాటు తదితర పనులకు జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్టీ), కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్), ఎంపీల్యాడ్స్ నిధులతో చేపట్టిన పనులను సత్వరమే పూర్తిచేయాలన్నారు. అదేవిధంగా పూర్తి చేసిన పనులకు బిల్లులను రూపొందించి కాంట్రాక్టర్లకు సకాలంలో చెల్లింపునకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా మొదలు పెట్టని పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వాటికి టెండర్లు పిలిచి త్వరితగతిన పనులు ప్రారంభించాలన్నారు. గుడివాడ నియోజకవర్గం నందివాడ, గుడ్లవల్లేరులో పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారి నటరాజ్, గనుల శాఖాధికారి కొండారెడ్డి, ఇంజనీరింగ్ అధికారులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న నారా లోకేష్

● పోకా నాయుడు బాబు



**కనిగిరి జనవరి 23 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో లోకేష్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్షా మెటీరియల్స్, మిఠాయిలు పంపిణీ, రాష్ట్ర ఐటి విద్యాశాఖ మంత్రివర్యులు యువగళం అధినేత శ్రీ నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను స్థానిక కేజీబీవీ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు టీఎన్ఎస్ వి మాజీ జిల్లా కార్యదర్శి పోక నాయుడు బాబు ఆర్థిక సహకారంతో పరీక్ష సామాగ్రిని, మిఠాయిలను మరియు పాఠశాల అవసరాల కోసం ఫర్నిచర్ ను బహూకరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సింగిల్ విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరును తీసుకొని రావాలని సూచించారు క్రమశిక్షణతో విద్య నభ్యసించి తల్లిదండ్రుల కలలను సహకారం చేసుకోవాలని ఆకాంక్షించారు అనంతరం విద్యార్థులకు మిఠాయిలు అందించి లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ కటకం సజన, విద్యార్థులు పాల్గొన్నారు.

## పామూరు టిడిపి కార్యాలయంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు





**కనిగిరి జనవరి 23 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఐటి, విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేద బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి గా నారా లోకేష్ ఉన్నారని, యువగళం పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకున్న లోకేష్ రాష్ట్ర మంత్రిగా ప్రజల సమస్యల పరిష్కారానికి, అలాగే సూపర్ సిక్స్ పథకాలు అమలుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఖాజా రహమతుల్లా, బిజెపి నాయకులు కొండిశెట్టి వెంకటరమణయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, టిడిపి నాయకులు బొల్లా నరసింహారావు, మాజీ సర్పంచ్ డివి మనోహర్ ప్రసాద్, దేవరపు మాల్యాద్రి,షేక్ గౌస్ బాషా, పాలపర్తి వెంకటేశ్వర్లు, నరసింగు సాంబశివరావు, తడికమళ్ల సుబ్బారావు, షేక్ జిలాని భాష, అడుసుమల్లి ప్రభాకర్, షేక్ షంషూర్, షేక్ హాజీ గౌస్, మొబీనా మౌలాలి, ఫత్తు మస్తాన్, మాచర్ల రహిమాన్, మెంటా నరసింహారావు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మడపల్లిలో పొలంబడి శిక్షణా కార్యక్రమం





**చేజర్ల జనవరి 23 (వార్తాప్రభ)** మడపల్లి గ్రామంలో పొలంబడి శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా వనరుల కేంద్రం ఏవో శైలజ కుమారి మరియు పొదలకూరు వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త సురేఖ దేవి పాల్గొన్నారు.వరిలో చీడపీడలు గురించి రైతులకు వివరించి వాటి నివారణ చర్యలను తెలిపారు.అలాగే ఎరువుల యాజమాన్యం గురించి కూడా రైతులకు వివరించారు. పొలంబడి రైతులు పురుగు మందులు సిఫారసు మేరకే వాడినట్లయితే పండిన పంటకు స్కోప్ సర్టిఫికేట్ వచ్చే అవకాశం ఉందని దానివల్ల పంట ఎక్కువ ధరకు అమ్ముకోవచ్చని తెలిపారు. అలాగే పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకుని ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి శశిధర్ సూచించారు.ఈ కార్యక్రమంలో విఏఏ మమత రైతులు పాల్గొన్నారు.

## 25 తో దరఖాస్తుల స్వీకరణ ముగింపు

**పెనమలూరు జనవరి 23 (వార్తప్రభ ప్రతినిధి )**పీఎం ఏవై - ఎన్టీఆర్ అర్బన్ గృహనిర్మాణ పథకం దరఖాస్తుల స్వీకారణ ఈ నెల 25 తో ముగుస్తుంది అని పెనమలూరు గృహ నిర్మాణ శాఖ డీఈ కె. శివ ప్రసాద్ రావు గురు వారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులు స్థానిక సచివాలయం, గృహ నిర్మాణ శాఖ, ఎమ్మెల్యే కార్యాలయంలో దరఖాస్తులు అందచేయాలని తెలిపారు.

# కొడాలి వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు.

- కొడాలి విజయ్ తో పాటు 96 మంది రక్తదానం. 2000 మందికి అన్నదానం
- పాల్గొన్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ నియోజకవర్గ కూటమి నాయకులు.




**ముదినేపల్లి జనవరి 23 (వార్తా ప్రభ)** ఈరోజు టిడిపి యువ నాయకులు,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖామాత్యులు నారాలోకేష్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర పర్యాటక డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్,కైకలూరు కో. కన్వీనర్ కొడాలి వినోద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మరియు ఇతర ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు.ఈ కార్యక్రమంలో కొడాలి వినోద్ మరియు కొడాలి విజయ్ తో పాటుగా 96 మంది రక్తదానం చేసి లోకేష్ పట్ల అభిమానం చాటుకున్నారు.అనంతరం 2000 మందికి అన్న సమర్పణ చేసి వినోద్ మాట్లాడుతూ, యువనాయకులు లోకేష్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలి కోరి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తాము

**విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎంపి సొంత నిధులతో 145 స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం గురువారం పండుగలా నిర్వహించారు.జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ 145 ప్రభుత్వ పాఠశాల మైదానాలు అభివృద్ధిగాంధీజీ మున్సిపల్ హైస్కూల్ పంపిణీ కార్యక్రమం ప్రారంభోత్సవం చేపట్టారు. ఎన్టీఆర్ జిల్లాలోని విద్యార్థులు చదువులతో పాటు ఆటల్లో కూడా రాణించాలి..జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు కావాల్సిన వసతులు, మౌలిక సదుపాయాలకు సంబంధించి అండగా వుండి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విద్య, ఐటీల శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలలకి స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ఎంపి కేశినేని శివనాథ్ గురువారం గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ లో ప్రారంభించారు. క్రీడా వికాసం పేరుతో పలు క్రీడలకు సంబంధించిన ఆట వస్తువులతో కూడిన కిట్స్ ను ఎంపి కేశినేని శివనాథ్ ప్రభుత్వ పాఠశాలలకి అందించారు.వెస్ట్ నియోజకవర్గంలోని గాంధీజీ మున్సిపల్ హైస్కూల్, గొల్లపల్లి నాగేశ్వరరావు మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ , దలవాయి సుబ్బరామయ్య మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్, పదార్తి సుందరమ్మ గర్ల్స్ హైస్కూల్, మౌలానా ఆజాద్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ లకు ఎంపి కేశినేని క్రీడా వికాసం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. అలాగే విద్యార్థులతో కాసేపు మాట్లాడారు .ప్రభుత్వ పాఠశాలకు ఎంపి కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో అందించిన ఈ స్పోర్ట్స్ కిట్స్ లో వాలీబాల్ నెట్స్, వాలీబాల్స్, త్రో బాల్ నెట్స్, త్రో బాల్స్, టెన్నికాయిట్ నెట్స్, టెన్నికాయిట్స్, హ్యాండ్ బాల్స్, షటిల్ నెట్స్, స్కిప్పింగ్ రోప్స్, చెస్ బోర్డ్ అండ్ కాయిన్స్, ఖో–ఖో పోల్స్, బాల్ బ్యాడ్మింటన్ కిట్, హై జంప్ స్టాండ్స్, టేక్ ఆఫ్ బోర్డ్ వున్నాయి.ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ టిడిపి వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు చదివిన గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ లో మంత్రినారా లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ కార్యక్రమం ప్రారంభించటం ఎంతో ఆనందంగా వుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లోని గ్రౌండ్స్ అధ్వాన్నంగా తయారై విద్యార్థులు ఆటలకు దూరంగా వున్నారు ..విద్యార్థులు పరీక్షల్లో ఓటమి చెందినా నిరుత్సాహ పడకుండా విజయం సాధించే వరకు పట్టుదల తో కృషి చేయాలని సూచించారు.అలాగే ఎంత ఎదిగినా ఓదిగి వుండాలన్నారు. నూట పది సంవత్సరాల కలిగిన గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ కి మంత్రి నారా లోకేష్ ను తీసుకువస్తానని విద్యార్థులకి చెప్పారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు రావాలన్నారు. అలాగే పాఠశాలల అభివృద్ధి భారం ప్రభుత్వం పై పడనీయకుండా సి.ఎస్.ఆర్. నిధులు తెచ్చేందుకు కృషిచేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2047 స్వర్ణాంధ్రప్రదేశ్ కోసం శ్రమిస్తుంటే...మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా కష్టపడుతున్నారన్నారు.అనంతరం డీ.ఈ.వో సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ పాఠశాలల మైదనాలు అభివృద్ధి చేయటంతో పాటు స్పోర్ట్స్ అందించినందుకు ఎంపి కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులను చదువుతో పాటు ఆటల్లో కూడా రాణించే విధంగా తీర్చిదిద్దుతామన్నారు.ఆ తర్వాత స్టేట్ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ జి.భానుమూర్తి మాట్లాడుతూ ఎంపి కేశినేని శివనాథ్ కృషి వల్ల విజయవాడ లో రెండు నేషనల్ గేమ్స్ జరిగాయన్నారు. ఇటీవల అండర్ 19 బాలికల జాతీయ వాలీబాల్ టోర్నమెంట్ జరగ్గా, ఈనెల 24వ తేదీ నుంచి జాతీయ సెపక్ తక్ర పోటీలు జరగనున్నాయన్నారు.ఎన్టీఆర్ జిల్లాలోని 145 ప్రభుత్వ పాఠశాలల మైదనాలు డెవలప్ చేయటంతోపాటు, స్పోర్ట్స్ కిట్స్ అందించిన ఎంపి కేశినేని శివనాథ్ కు విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.ఈ.వో యు.వి.సుబ్బారావు, స్టేట్ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ జి.భానుమూర్తి, ఎన్టీఆర్ జిల్లా ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ ఎమ్.శ్రీనివాసరావు, గాంధీజీ మున్సిపల్ హైస్కూల్ హెడ్మాస్టార్ మల్లికార్జున రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా, ఏపీ బిల్డింగ్ అదర్ కన్ స్ట్రక్షన్ వర్కర్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రోజు బిజెపి రాష్ట్ర కార్యాలయములో స్వాతంత్ర్య సమర వీరులలో అగ్రగణ్యుడు,అలుపెరుగని ఓటమి లేని పోరాట యోధుడు,నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి సందర్భంగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నూకల మధుకర్ జీ,బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ర శివన్నారాయణ ముఖ్య అతిథులుగా పాల్గొని నేతాజీ సుభాష్ చంద్రబోస్



పటానికి పూల మాలలు వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ జయంతిని పరాక్రమ దివస్ గా జరుపుకుంటున్నామని చంద్రబోస్ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన తీరును ప్రతి ఒక్క యువత గుర్తు చేసుకోవాలని యువత వారిని ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అలాగే బిట్ర శివన్నారాయణ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం కేవలం చంద్రబోసు పోరాటం వలనే వచ్చిందని,ఆజాద్ హిందు ఫౌజును స్థాపించి భారత దేశ యువతతో పాటు విదేశాల మద్దతు కూడగట్టి బ్రిటీష్ వారికి చుక్కలు చూపించారని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ ,భోగవల్లి శ్రీధర్ ,గుడివాడ నరేంద్ర, బి ఎస్ కె పట్నాయక్ ,వల్లూరిగంగాధర్,నడింపల్లి ప్రభుకుమార్ ,చిగురుపాటి లక్ష్మి,ఇమ్మిడిశెట్టి సుమతి ,స్వాతి,పాలడుగు సుభాషిని, యర్రాసునీత,శాంతి,యలశిల శ్రీనివాస్,యుగందర్ ,వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహన చోదకులు ప్రాణాలు కాపాడ్డం కోసం ట్రాఫిక్ పోలీసుల అలుపెరుగని అవగాహన సదస్సులు



**విజయవాడ పశ్చిమ జనవరి 23 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ సిటీ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు ఉత్తర్వుల మేరకు విజయవాడ సిటీ ట్రాఫిక్ డిసిపి కృష్ణమూర్తి నాయుడు బృందం ద్విచక్ర వాహన చోదకులు ప్రాణాలు కాపాడ్డానికి అలుపెరుగని సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో పొట్టిశ్రీరాములు,చలువాది మల్లి



ఖార్జునరావు ఇంజనీరింగ్ కాలేజ్ లో సుమారు 200 మంది విద్యార్థులతో ట్రాఫిక్ రూల్స్ పైన హెల్మెట్ వాడకం స్పీడ్ డ్రైవ్ ప్రాధాన్యత గురించి వివరించారు. వాహనాల ప్రమాదాలు, వాహనాల ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను తెలియపరుస్తూ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెల్మెట్ ప్రమాదాల వల్ల ఆ కుటుంబం యొక్క పెద్ద ప్రాణాలు కోల్పోతే ఆ కుటుంబానికి జరిగే నష్టం,ఆ కుటుంభం స్థితిగతులు కళ్లకు కట్టినట్లు వివరించారు. విద్యార్థులు అందరూ హెల్మెట్ ధరించాలని మరియు తమ తల్లిదండ్రులు అన్నదమ్ములు చేత ఈ యొక్క హెల్మెట్ ప్రాధాన్యత తెలిసేలాగా యువత కూడా ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని హెల్మెట్ ధరించడం పై పెద్ద ఎత్తున ప్రజలకు తెలియపరచాలని కోరారు. మరియు మిమ్మల్ని కళాశాల నుండి తీసుకు వెళ్లడానికి వచ్చే తల్లిదండ్రులు గాని అన్నదమ్ములు గాని అక్క చెల్లెలు గాని శ్రేయోభిలాషులు గాని హెల్మెట్ ధరించి రావలసినదిగా హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వన్ ట్రాఫిక్ ఏసిపి రామచంద్ర రావు వన్ ట్రాఫిక్ సెక్టర్ వన్ సిఐ ఉమామహేశ్వర రావు, భవనిపురం, వన్ ట్రాఫిక్ విభాగం ఎస్ ఐ లు శ్రీధర్, ఆంజనేయులు, శివరామకృష్ణ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవాలకు మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ కు ఆహ్వానం.



**ముదినేపల్లి జనవరి 23 (వార్తా ప్రభ)** ఏలూరు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ని కైకలూరు ఏలూరు రోడ్ లో గల వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 25–27 తారీకుల్లో జరిగే త్యాగరాజ స్వామి వారి ఆరాధన మహోత్సవములకు ఆహ్వానించిన సింగరాయపాలెం– చేవూరుపాలెం నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు,ఈ కార్యక్రమంలో చింత కొండ నాగరాజు,చింతకొండ నాగ మురళి,చిలకలపల్లి నాగేశ్వరరావు తదితరులు

# వృద్ధాశ్రమంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలిపట్నం జనవరి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం ఈడేపల్లి వృద్ధాశ్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఐటీ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గనుల, భూగర్భ ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు అనంతరం మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా వృద్ధులకు దుప్పట్లు , పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నారా లోకేష్ పుట్టినరోజు వేడుకల పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మంత్రి ఆంధ్ర రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడానికి వివిధ ఐటీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నారని, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఇలియాస్ భాష, మచిలీపట్నం మాజీ మున్సిపల్ చైర్మన్ మాటమర్రి బాబా ప్రసాద్, బచ్చుల అనిల్, కార్పొరేటర్ రాము, కారెడ్ల సుశీల, లంకి శెట్టి నీరజ తదితరులు పాల్గొన్నారు

# సూర్య ఘర్ ను వినియోగించుకోవాలి

**ఇబ్రహీంపట్నం, గుంటుపల్లిలో అవగాహన ర్యాలీలు**




**ఇబ్రహీంపట్నం, జనవరి 23 (వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నం, గుంటుపల్లి గ్రామాల్లో సూర్య ఘర్ పథకంపై గురువారం అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఇబ్రహీంపట్నంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది రింగ్ సెంటర్ నుంచి ఫెర్రీలోని పంచాయతీ కార్యాలయం వరకు, గుంటుపల్లిలో పంచాయతీ కార్యాలయం నుంచి వ్యాగన్ వర్క్ షాపు రోడ్డు వరకు ర్యాలీలు నిర్వహించారు. అనంతరం మానవహారం ఏర్పాటు చేశారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. పథకం ఉపయోగాలు, ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీపై అవగాహన కల్పించారు. ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమాల్లో విజయవాడ డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.వసంతరావు, విద్యుత్ శాఖ ఇబ్రహీంపట్నం అసిస్టెంట్ ఇంజనీర్ కె.వెంకన్న, గుంటుపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి జి.మునేశ్వరరావు, ఫోర్ మెన్ సిహెచ్.శివాజీరావు, విద్యుత్, పంచాయతీ, సచివాలయ సిబ్బంది, ఎస్ హెచ్ జీ సభ్యులు పాల్గొన్నారు.

# నేతాజీ జయంతి వేడుకల్లో పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి




**కూకట్ పల్లి,జనవరి 23(వార్తాప్రభ):**నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కె.పి.హెచ్.బి. కాలనీలోని జనసేన పార్టీ కార్యాలయంలో చంద్ర బోస్ చిత్రపటమునకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్. వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పి వెంకటేష్ ,అడ్వైజర్ మన్నె యాదగిరి ఆధ్వర్యంలో మూసాపేట్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహమునకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో ముఖ్యంగా చెప్పుకునే పేరుల్లో సుభాష్ చంద్రబోస్ ఒక రని తన పోరాట పట్టిన ,తెగువతో దేశాన్ని కాపాడుకోవాలంటే అహింస ఒక్కటే మార్గం కాదు, పోరాటాలుకూడా చేయాలి అంటూ గాంధీకి వ్యతిరేకంగా పోరుబాట పట్టి మిస్టరీగా చనిపోయిన నేతాజీ జయంతి ఈ రోజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేనపార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, పసుపులేటి ప్రసాద్, పోలెబోయిన శ్రీనివాస్, పాదం సూర్య,అంజి,శంకర్ రావు, పులగం సుబ్బు, పూషడపు సురేష్ ,గోపి,నీరజ్ , మణికంఠ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# తాళాలు పగలగొట్టి నగదు బంగారం దోపిడి



**ఇబ్రహీంపట్నం జనవరి 23(వార్తా ప్రభ ప్రతినిధి):–** ఇబ్రహీంపట్నంలో మరోసారి దొంగల హల్ చల్ చేశారు. ఫెర్రీ ఆర్టీసీ కాలనీ లో వృద్ధ దంపతులు టార్గెట్ గా చేసుకొని నగలు, నగదు లూటికి పాల్పడ్డారు.పక్కా పథకం ప్రకారం దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది.తాళం వేసిన గదిని పగలగొట్టి ఇంట్లోకి చొరబడిన దొంగలు.16 కాసుల బంగారం, 10 వేలు నగదు ఎత్తుకెళ్లినట్లు చెబుతున్న బాధిత కుటుంబ.పగటి పూట రెక్కి నిర్వహించి రాత్రి చోరికి పాల్పడినట్లు ప్రాథమికంగా అంచనా వేస్తున్న పోలీసులు.చోరీ లో నలుగురు వ్యక్తులు ఉన్నట్లు సిసి కెమెరా లో రికార్డు అయిన దృశ్యాల ద్వారా ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు పోలీసులు. సంఘటన స్థలంలో క్లూస్ సేకరించారు క్లూస్ టీం. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు..

- విమానాశ్రమ ఏర్పాటుకు స్థల పరిశీలనకు ఆరుగురు సభ్యులతో కూడిన కేంద్ర బృందం పర్యటన..
- జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు ఆవశ్యకతను బృంద సభ్యులకు వివరించిన ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి.
- జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుంది : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.
- విమానాశ్రయ ఏర్పాటు ద్వారా వాణిజ్య రంగం అభివృద్ధి : కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.

**భద్రాద్రి కొత్తగూడెం జనవరి 23:(వార్తా ప్రభ ప్రతినిధి)**భద్రాద్రి జిల్లా వాసుల చిరకాల వాంఛ అయినటువంటి విమానాశ్రయ ఏర్పాటుకు ముందడుగు పడింది. గురువారం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడానికి గాను అనువైన స్థల అధ్యాయనకి కేంద్రం నుండి ఆరుగురు 1) ఏరో ప్లానింగ్ అధికారి అబ్దుల్ అజీజ్,2) ఆర్కిటెక్చర్ అధికారి మొహమ్మద్ సాకిబ్,3) ఆపరేషన్ అధికారి ప్రశాంత్ గుప్తా,4) సి.ఎన్.ఎస్ అధికారి ఆర్.దివాకర్5) ఇంజనీరింగ్ అధికారి సి, మనీష్ జోన్వాల్ మరియు 6) ఎఫ్ పి డి అధికారి ప్రవీణ్ ఉన్నికృష్ణన్ సభ్యులతో కూడిన ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఏ ఏ ఐ ) బృందం కొత్తగూడెం గరీబ్ పేట చుట్టూ సుజాతనగర్, చుంచుపల్లి కొత్తగూడెం మండలాల పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ బృంద సభ్యులకు విమానాశ్రయ ఏర్పాటుకు ఈ స్థలం గుర్తించడానికి గల కారణాలను మరియు జిల్లాలో విమానాశ్రయ ఏర్పాటు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చిరకాల వాంఛ అని ఇక్కడ ఏర్పాటు చేయడం ద్వారా ఆస్పిరేషన్ జిల్లా అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆయన సభ్యులకు వివరించారు. అనంతరం మ్యాప్ ద్వారా స్థలం యొక్క వివరాలను సభ్యులకు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరబోతుందని దానికి గాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల కృషితో ఎయిర్పోర్ట్ స్థాపనకు సాధ్య అసాధ్యాల ను పరిశీలించడానికి కేంద్ర బృందం జిల్లాకు వచ్చిందన్నారు. విమానాశ్రయ స్థాపనకు గాను మొత్తం 950 ఎకరాల భూమిని సూచించామని దీనిలో 20 నుండి 30 శాతం పట్టా భూములు, 70 శాతం అడవి భూములు ఉన్నాయని తెలిపారు. కేంద్ర బృంద సభ్యులకు విమానాశ్రయం ఏర్పాటు వల్ల జిల్లా కి జరిగే అభివృద్ధి గురించి వివరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బృంద సభ్యులతో మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం వలన ఆంధ్రప్రదేశ్,చత్తీస్గఢ్ రాష్ట్రాలకు అనుసంధానం గా ఉంటుందని ఆయన వివరించారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దేశంలోనే రెండవ ప్రాముఖ్యత కలిగిన రామ మందిరం అని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా పర్యాటకం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు.




అనంతరం బృంద సభ్యులకు రెవెన్యూ ఫారెస్ట్ మైనింగ్ విద్యుత్ ఇరిగేషన్ ఇంజనీరింగ్ మరియు సర్వే అధికారులు విమానాశ్రయ ఏర్పాటుకు సూచించిన భూమి అనుకూలతను మరియు పూర్తి వివరాలను బృంద సభ్యులకు వివరించారు. బృంద సభ్యులు విమానాశ్రయ ఏర్పాటుకు స్థల లో ఉన్నటువంటి వనరులు, రహదారులు, మరియు గుట్టలు ఏమైనా ఉన్నాయా, నిర్మాణానికి సాధ్య మరియు అసాధ్యాలను పరిశీలించారు. వ్యూ పాయింట్ ద్వారా మొత్తం స్థలంను వీక్షించి ఫోటోలు తీసుకున్నారు. స్థల పరిశీలన అనంతరం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు కేంద్ర బృంద సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉమ్మడి ఖమ్మం జిల్లా లో విమానాశ్రయం ఏర్పాటు ఆవశ్యకతను పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ ద్వారా బృంద సభ్యులకు వివరించారు జిల్లాలో 481 గ్రామపంచాయతీలు 12 లక్షల జనాభా ఐదు నియోజకవర్గాలు మరియు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతిపాదనలో ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా భౌగోళిక స్వరూపాన్ని మ్యాప్ ద్వారా సభ్యులకు వివరించారు. జిల్లా ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లాలో సీతారామచంద్ర స్వామి దేవస్థానం, పర్ణశాల విశిష్టతను, కిన్నెరసాని జింకల పార్క్, సింగరేణి కోల్డ్ బెల్ట్, రెండు థర్మల్ పవర్ స్టేషన్లు, హెవీ వాటర్ ప్లాంట్, ఐటీసీ పేపర్ బోర్డ్, నవభారత్, ఆయిల్ ఫామ్ ఇండస్ట్రీలు మరియు ఖమ్మం జిల్లాలో ఉన్నటువంటి నెలకొండపల్లిలో బుద్ధ స్తూపం, గ్రానైట్ పరిశ్రమలు ఉమ్మడి జిల్లాలో ఉన్నటువంటి మిర్చి మరియు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు ప్రపంచ నలుమూలల నుండి జిల్లాకు పర్యటనకు వాణిజ్య అవసరాలకు సభ్యులకు తెలియపరిచారు. జిల్లాలో పర్యాటక మరియు వాణిజ్య రంగం అభివృద్ధికి విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందని కలెక్టర్ కేంద్ర బృంద సభ్యులకు తెలిపారు.ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషితో జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు దేశ విదేశాల నుండి వాణిజ్య,పర్యాటక అవసరాల నిమిత్తం ప్రజలు ప్రయాణించవలసి వస్తుందని, హైదరాబాదు నుండి జిల్లాకు ప్రయాణం సాగించాలంటే ఆరు గంటల సమయం పడుతుందని జిల్లాలో విమానాశ్రయం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని సభ్యులకు తెలిపారు. స్థల పరిశీలన నివేదికలను త్వరితగతిన పూర్తి చేసి బృంద సభ్యులను ఆయన కోరారు. దానికి కాను అవసరమైన అన్ని నివేదికలను అందిస్తామని తెలిపారు. కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని రంగాలలో ముందంజలో ఉందని విమానాశ్రయ ఏర్పాటు ద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని ఆయన తెలిపారు. హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలోనే పరిశ్రమలు జిల్లాలోని అధికంగా ఉన్నాయని, జాతీయ అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు ప్రయాణానికి మరియు పర్యాటక రంగ అభివృద్ధికి విమానాశ్రయం ఏర్పాటు చాలా ముఖ్యమని సభ్యులకి తెలిపారు అనంతరం బృంద సభ్యులు మాట్లాడుతూ అన్ని జాతీయ అంతర్జాతీయ ప్రమాణాలను పరిశీలించి త్వరితగతిన నివేదికలు సమర్పిస్తామని తెలిపారు. అనంతరం విమానాశ్రయ ఏర్పాటుకు జిల్లాకు విచ్చేసిన కేంద్ర బృంద సభ్యులను శాలువా మరియు మేమంటో లతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, సిపిఓ సంజీవరావు, ఎంపీటీసీఎల్ ఎస్పీ మహేందర్,ఆర్ ఎం బి ఈఈ వెంకటేశ్వర్లు, సుజాతనగర్ తాసిల్దార్ శిరీష, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 28న పెడనలో జాబ్ మేళా - జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ



**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** నైపుణ్యాల అభివృద్ధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ఈనెల 28న మంగళవారం నాడు పెడనలోని శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో మోహన్ స్పింటెక్స్ ఇండియా లిమిటెడ్ వైస్ కే ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా ఉపాధి కల్పన అధికారి డి. విక్టర్ బాబు ఏపీ ఎస్ ఎస్ డి సి సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డా.పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు 7 నుండి 10 వ తరగతి ఐటిఐ(ఫిట్టర్స్) ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని జనవరి 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్ పాన్ సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని మరిన్ని వివరాలకు 94404 44033 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

## ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి



**జి.కొండూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి ని ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఈ ఓ పి ఆర్ అండ్ ఆర్ డి కె.శ్రీనివాసరావు నేతాజీ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం కోసం ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటుచేశారన్నారు.కార్యదర్శి బసవలింగేశ్వరరావు మాట్లాడుతూ నేతాజీ సాహసమే ఊపిరిగా జీవించిన సాహస వీరుడని తెలిపారు. భారతీయుల ఆశయ సాధన కోసం నిర్విరామంగా పోరాటం చేసిన మహనీయుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లపాలెంలో పశు వైద్య శిబిరం



**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** పశు సంవర్ధక శాఖ అధ్వర్యం లో గురువారం తాళ్లపాలెం గ్రామం లో నిర్వహించినఉచిత పశు వైద్య శిబిరం లో మూగ జీవులకు ఉచిత వైద్య సేవలు అందించారు తాళ్లపాలెంలో నిర్వహించిన ఉచ్చిత పశు వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ మధిరి అశ్విని తెలుగుదేశం అధ్యక్షులు కొనకళ్ల నాగరాజు ముఖ్య అతిధులు గా పాల్గొని ప్రారంబించారు. ఈ కార్యక్రమం లో 400 గొర్రెల కు టీకాలు 1000 గొర్రెలకు నట్టల నివారణ మందు 30 దూడలకు నట్టల నివారణ మందు 30 పెద్ద పశువులకు నట్టల నివారణ మందు 8 క్రుత్రిమ గర్భధారణలు,20 తిరగబోర్లె పశువులకు30 పశువులకు సాధరణ వైద్య చికిత్సలు అందించారు.మొత్తము 200మంది పాడి రైతులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకునట్లు మండల పశువైద్య అధికారి డా.దీపక్ దానియల్ తెలియచేశారు.ఈ కార్యక్రమం లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది ఎస్ వి రామారావు ముక్కు వీరబాబు కే ఈశ్వరమ్మ కే .రంజిత వి గ్లోరీ పశు వైద్య సిబ్బంది పాడి రైతులు పాల్గొన్నారు

## ఆరుగొలను లో పశు వైద్య శిబిరం కు విశేష స్పందన



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పశువుల ఆరోగ్య సురక్ష పథకంలో భాగంగా పశు సంవర్ధక శాఖ నిర్వహిస్తున్న ఉచిత పశు వైద్య శిబిరం గురువారం బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలో నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండే పశు వులకు వైద్య పరీక్షలు నిర్వహించారు, వివిధ రకాల పరీక్షలు చేసి మందులను ఆరుగొలను పాల సొసైటీ అధ్యక్షుడు వీరం రాంబాబు చేతులమీదుగా పంపిణీ చేశారు. 40 పశువులకు మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వీరవల్లి డాక్టర్ దివ్య , మల్లవల్లి ఎల్. ఎస్. ఏ, రామకృష్ణ, మడిచర్ల ఏ. హెచ్. ఏ, జిలానీ, కొత్తపల్లి ఏ. హెచ్. ఏ, దివ్య, సి.హెచ్. ఏ , శ్యామలా కుమారీ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దేదీప్య కు 10 వేలు ఆర్థిక సహాయం అందించిన హనుమాన్ జంక్షన్ మానవత



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ మానవతా వారిచే బీఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థికి ఆర్థిక సహ కారం బాపులపాడు వాస్తవ్యులు ఎం రమేష్ కుమార్తె దేదీప్య ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో బీఫార్మసీ పూర్తి చేసి ఫీజు బకాయి వలన సర్టిఫికెట్ తీసుకొనలేదు . సర్టిఫికెట్ తెచ్చుకొనుటకు దేదీప్యకు 10,000 ఆర్థిక సహకారము అందించారు. అలాగే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు, మానవత ప్రెసిడెంట్ గూడపాటి జయ రామ చంద్రరావు, కార్యదర్శి పాబోలు గణేష్ బాబు, ట్రజరర్ ఘంటా ఇందిరాదేవి, కన్వీనర్ జె. వీ. వి , వేగిరెడ్డి సూర్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు , పి. వి. చలం, కార్యవర్గ సభ్యులు రేవిణిశెట్టి సూర్యనారాయణ, మరీదు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బయ్యన దాతృత్వం ఇతరులకు స్ఫూర్తిదాయకం-ఎమ్మెల్యే కృష్ణ ప్రసాదు

● సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.5లక్షలు విరాళం అందించిన దాత కు సన్మానం



**మైలవరం,జనవరి 23 (వార్తాప్రభ) :** స్థానిక జయలక్ష్మి జ్యువెలరీ మార్ట్ అధినేత బయ్యన శ్రీనివాసరావు దాతృత్వం ఇతరులకు స్ఫూర్తిదాయకం అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాదు అన్నారు.వరద బాధితుల కు నష్టపరిహారం చెక్కులను అందజేసేందుకు గురువారం మైలవరం విచ్చేసిన ఎమ్మెల్యే పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం కోసం రూ.5లక్షలు వితరణగా అందజేసిన బయ్యన శ్రీనివాసరావు ను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం బయ్యన కు ఎమ్మెల్యే శాలువ కప్పి ఘనంగా సత్కరించారు.నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో దోహదపడతాయన్నారు.ఈ కార్యక్రమం లో సిఐ దాడి చంద్రశేఖర్,లంక లితీష్, చారుగుండ్ల ప్రసాద్,పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్, బొందలపాటి సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**కృత్తివెన్ను,జనవరి 23 (వార్తాప్రభ) :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు స్వర్గీయ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లె పాలెం నందు ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కొప్పినీడి సూర్య ప్రకాష్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి 2 ఎస్ కె డి వి ప్రసాద రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ పాత్ర అత్యంత కీలకమైన దని అన్నారు.ఈ కార్య క్రమంలో విజయ్ కుమార్, యేసు బాబు, జె రాజ్య లక్ష్మి మురళీ కృష్ణ జి రాజ్య లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'పీఎం సూర్య ఘర్' తో డబ్బు ఆదా -ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ

● సూర్య ఘర్ మూఫ్త్ బిజిలి యోజన పథకం సద్వినియోగం చేసుకోండి -ఎంపిడివో రామకృష్ణ నాయక్





**జి.కొండూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి సూర్య ఘర్ మూఫ్త్ బిజిలి యోజన పథకంతో డబ్బు ఆదా అవుతుందని ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అన్నారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో ఎంపిడివో బి.వి. రామకృష్ణ నాయక్ పర్యవేక్షణలో,గ్రామ పంచాయితీ కార్యదర్శి ఏటుకూరి బసవలింగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సూర్య ఘర్ మూఫ్త్ బిజిలి యోజన పథకం గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీ తిరుపతమ్మ మాట్లాడుతూ సోలార్ రూఫ్టాప్ ఏర్పాటుతో సొంతంగా విద్యుత్ను ఉత్పత్తి చేసి బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.ఎంపిడివొ రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ 300 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు.గృహాలకు తగిన రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్ కెపాసిటీ, సబ్సిడీ, దీని ద్వారా ప్రజలు రూ.78 వేలు వరకు సబ్సిడీ పొందవచ్చునని తెలిపారు.ఈ పథకం కింద గృహ యాజమానుల ఇంటి పైకప్పులపై సోలార్ ప్యానెల్స్ను అమర్చుకోవడానికి 40 శాతం వరకు సబ్సిడీని క్లెయిమ్ చేయవచ్చు అన్నారు.ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మండల అరుణ, విద్యుత్ శాఖ ఏఈ షఫీ, మండల ఈవోపీఆర్ అండ్ ఆర్ డి కె.శ్రీనివాసరావు,లైన్ మన్ వెంకటేశ్వర రావు, గ్రామ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహావీర్ మెమోరియల్ జైన్ డిగ్రీ కళాశాల అధ్యాపకురాలికి సావిత్రి బాయి పూలె జాతీయ ఉత్తమ అధ్యాపక పురస్కారం



**గుంటూరు, జనవరి 23 (వార్తాప్రభ) :** ఉత్తమ పౌరులుగా విద్యార్థులను తీర్చి దిద్దే బలమైన శక్తిమంతులు అధ్యాపకులని, అటువంటి జ్ఞాన జ్యోతులను అభినందించడం, పురస్కారాలు ఇచ్చి గౌరవించడం ఎంతో గొప్పవిషయమని మహా వీర్ మెమోరియల్ జైన్ డిగ్రీ కళాశాల సెక్రటరీ & కరస్పాండంట్ షా లలిత్ కుమార్ జైన్ చెప్పారు. తమ కళాశాల మహావీర్ మెమోరియల్ జైన్ డిగ్రీ కళాశాల కంప్యూటర్స్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకురాలు కిలారి శ్రీ పద్మలత కి సౌత్ఎర్న్ ప్రవేట్ టీచర్స్ ఆర్గనైజేషన్ (యస్. పి. యల్. టి. ఓ ) వారు సావిత్రి బాయి పూలె జాతీయ ప్రతిభా పురస్కారం ఇచ్చినట్లు పేర్కొన్నారు.పురస్కార గ్రహీత మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలను సుసంపన్నం చేసే విద్యా బోధన చేయటం గురువుల బాధ్యత అని ఈ గౌరవ పురస్కారం తనకు రావడం ఎంతో ఆనందానిచ్చిందని, మా కళాశాల సెక్రటరి మరియు కరెస్పాండట్ షా లలిత్ కుమార్ ప్రోత్సాహానికి ధన్యవాదములు అని చెప్పారు. అదే విదంగా నాకు ఈ పురస్కారం రావడం లో నాకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు కిలారి వెంకటేశ్వర రావు, వనజ లకు పాదాబివందనాలు అని తెలియచేశారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ అంజయ్య,ఇంటర్ ప్రిన్సిపాల్ జయ లక్ష్మి మేడం మరియు ఇతర అధ్యాపకులు అభినందనలు తెలియచేశారు.

## తండ్రికి తగ్గ తనయుడు నారా లోకేష్ మున్నంగి శేషగిరిరావు



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** హనుమాన్ జంక్షన్ రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, విద్య, మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను పెరికిడు శ్రీ మారుతి రైస్ మిల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు మున్నంగి శేషగిరిరావు మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో టిడిపి ను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని. ఇటీవల కాలం లో కోటి సభ్యత్వాలు నమోదు చేసి నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించి టీడీపీ పార్టీ పూర్వవైభవం తీసుకొచ్చారని చెప్పారు. అనంతరం కేక్ కట్ చేసి ముఠా కార్మికులకి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పరుచూరి రామకృష్ణ, దన్నే దుర్గారావు, మేడికొండ కృష్ణ ప్రసాద్, నర్రా శేషవర్ధన్ రావు, మేడికొండ సూర్య ప్రకాష్ రావు, లింగ నవీన్, నల్లిపోయిన గోపాలకృష్ణ, ముచ్చర్ల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## చింతల రవీందర్ యాదవ్ కి బీసీ ఐక్య వేదిక నాయకులు భేరి, డాక్టర్ కొమ్ము ల సత్కారం





**హైదరాబాద్, జనవరి 23 (వార్తాప్రభ) :** మలక్ పేటలో అఖిల భారత యాదవ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన చింతల రవీందర్ యాదవ్ ని ఈరోజు మర్యాదపూర్వకంగా కలిసిన బి. సి .నేత భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు యాదవ సంఘాలను బలోపేతం చేసి సర్పంచులు ఎంపీటీసీలు జిహెచ్ఎంసి కార్పొరేటర్, కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్లు మరియు ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్లలో అత్యధికంగా యాదవులు మరియు బీసీలు గెలుపు కృషి చేయాలని చింతలను కోరారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం మనది అనీ,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అందరిని చైతన్యం చేస్తూ ఏకతాటిపై నడిపించాలని అని కోరారు. తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర సలహాదారి బేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ రాష్ట్ర గ్రామపంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సొధాని భూమన్న యాదవ్ ల ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సందర్భంగా చింతల ను శాలువాతో పూల బొకేతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం చింతల రవి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలు రాష్ట్రం వ్యాప్తంగా ఉన్న గొల్ల కురుమ సంఘాలన్నింటిని కలుపుకొని, మన గొల్ల కురుమ సోదరులు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు కోసం, ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు మల్లన్న దేవాలయాలక చైర్మన్లు అడవిలో గొర్రెలు మేకలు మేపుకొనుటకు హక్కుని కల్పించాలని చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్, సాయన్న, వెంకట్, ఇజ్జగిరి మధుకర్, రాజేష్ యాదవ్, సంఘం బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, పెద్ద ఎత్తున పాల్గొని చింతల రవీందర్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ కృష్ణా జిల్లా చైర్మన్ గా డాక్టర్ కొల్లూరి చిన్నా



**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ (డబ్ల్యూ సి ఆర్ పి) కృష్ణాజిల్లా చైర్మన్ గా ఎంపికయ్యారు. వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ జాతీయ డిప్యూటీ చైర్పర్సన్ కంతేటి ఉషారాణి జాతీయ చైర్మన్ పి ఆర్ ఓ నాగు బండి రమేష్ సిఫారసు మేరకు వరల్డ్ వైజ్ కన్స్యూమర్ రైట్స్ అండ్ ప్రొటెక్షన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా. రామానుజ స్వామి డా. కొల్లూరిని నియమించారు. డబ్ల్యూ సి ఆర్ పి కృష్ణాజిల్లా చైర్మన్ గా డా. కొల్లూరి రెండు సంవత్సరాలు కొనసాగుతారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ కన్స్యూమర్స్ కు వారి హక్కులు రక్షణ గురించి వివరిస్తూ జిల్లాలో కన్స్యూమర్స్ ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. నన్ను కృష్ణాజిల్లా డబ్ల్యూ సి ఆర్ పి చైర్మన్ గా నియమించిన డబ్ల్యూ సి ఆర్ పి ఫౌండర్ అండ్ చైర్మన్ డా. రామానుజ స్వామి కి సహకరించిన డబ్ల్యూ సి ఆర్ పి జాతీయ డిప్యూటీ చైర్పర్సన్ కంతేటి ఉషారాణి, జాతీయ చైర్మన్ పి ఆర్ ఓ నాగు బండి రమేష్ లకు డా. కొల్లూరి కృతజ్ఞతలు తెలియజేశారు. డబ్ల్యూ సి ఆర్ పి కృష్ణాజిల్లా చైర్మన్ గా డా. కొల్లూరిని పెడన పట్టణ డబ్ల్యూ సి ఆర్ పి అధ్యక్షుడు చిట్టూరి పశుపతినాథ్ బాబు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ, కృష్ణా జిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి తదితర స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులతో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరిని అభినందించారు.

## పాత్రికేయులు ఈశ్వర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కాగిత



**కృత్తివెన్ను,జనవరి 23 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను మండలం మునిపెడ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన కడపాల వీరరాఘవమ్మ (65) కుటుంబాన్ని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సందర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈమె సీనియర్ పాత్రికేయులు వార్తా ప్రభ విలేఖరి కడపాల ఈశ్వర్ యొక్క మాతృమూర్తి దిశ కార్యక్రమం లో భాగంగా మాతృవియోగంతో తీరని దుఃఖంలో ఉన్న ఈశ్వర్ కు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియపరచి ఈశ్వర్ కు మరియు అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు మండల టిడిపి అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి ఒడుగు తులసిరావు వలవల తాతాజీ మునిపెడ మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఆదినారాయణ కోమాళ్ళపూడి నీటి సంఘం అధ్యక్షులు కూనసాని శ్రీనివాసరావు జనసేన నాయకులు దాసరి ఆదినారాయణ తోట నాగబాబు గౌరీశెట్టి సుబ్బారావు కూనసాని చిన్న తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

## దావోజిపాలెం గ్రామ ప్రముఖులు శౌంఠి లక్ష్మణస్వామి మృతి



**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** పెడన మండలం దావోజిపాలెం గ్రామ ప్రముఖులు ఆదర్శ రైతు శౌంఠి లక్ష్మణస్వామి గురువారం నాడు మృతి చెందారు. ఆయన వయస్సు 89 సంవత్సరాలు. చివరి వరకు కూడా ఆయన పూర్తి ఆరోగ్యంగానే ఉండటం విశేషం. ఆయనకు భార్యతో పాటు ఇద్దరు కుమారులు కుమార్తె వున్నారు. సాయంత్రం గ్రామం లో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేశారు. కుటుంబ సభ్యులను పలువురు పరామర్శించారు.

## మొక్కలు మన జీవనాధారం



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** మొక్కలు మన జీవనదారమని పర్యావరణాన్ని సంరక్షించు కుంటే మన భవిష్యత్ తరాల మనుగడ సుఖ వంత మవుతుందని ఐ డి ఎఫ్ సి ఫస్ట్ బ్యాంక్ ఏరియా మేనేజర్ ఎం. ల్. న్. మూర్తి తెలిపారు. బ్యాంకు వారి ""ఫస్ట్ ఇంపాక్ట్"" కార్యక్రమం లో భాగంగా బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మామిడి, కొబ్బరి, బాదం మొక్కలను నాటారు. దేశ సుస్థిర అభి వృద్ధి కి, విద్యాసంస్థలు బలోపేతం కావాలని సూచించారు. ముందు గా 10 వ తరగతి విద్యార్థులు పరీక్ష ల కు తగిన మెలకువ లను సూచిం చారు. 5000 రు విలువ చేసే వివిధ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమం లో ప్రధాపాధ్యాయులుశ్రీ టీ. వి. నాగేశ్వరావు, ఉపాధ్యాయులు చలపతి, జయరాజు, వెంకటేశ్వరరావు, బ్యాంకు సిబ్బంది, ఎస్.కె. షబ్బీర్, పి. మనీష పాల్గొన్నారు.

## గీత కార్మికులకు జిల్లాలో 12మద్యం షాపులు

**పెడన,జనవరి 23 (వార్తాప్రభ) :** గత కార్మికులకు మద్యం షాపులను కేటాయించే ప్రక్రియ ప్రభుత్వం చేపట్టింది. ఇందులో భాగంగా శుక్రవారం నాడు సబ్ కాస్ట్ వారీగా కేటాయింపులు జరపనున్నారు. ఉదయం 11 గంటలకు కలెక్టర్ సమక్షంలో గ్రీవెన్స్ హాల్లో లాటరీ ద్వారా షాపులు కేటాయించనున్నారు. గౌడ్ గౌడ శెట్టిబలిజ కులాల వారికి జిల్లాలో 12 షాపులు కేటాయించనున్నారు. ఇందుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ ఈనెల 27వ తేదీన విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 7వ తేదీన మద్యం షాపులను లాటరీ ద్వారా కేటాయించనున్నట్టు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి తెలిపారు.

## వీరవల్లి టి డి పి తెలుగు యువత ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, విద్య, మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ జన్మదిన వేడుకలను వీరవల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం సీనియర్ నాయకులు లంకా సురేంద్ర మోహన్ బెనర్జీ మాట్లాడుతూ యువగళం పాదయాత్రతో టిడిపి ను అధికారంలోకి తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడు అని నిరూపించారని. ఇటీవల కాలం లో కోటి సభ్యత్వాలు నమోదు చేసి నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించి టీడీపీ పార్టీ పూర్వవైభవం తీసుకొచ్చారని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు టిడిపి సభ్యులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు గుండపనేని ఉమ వరప్రసాద్, కలపాల రాజబాబు, కలపాల నాని,ఎంపీటీసీ సభ్యులు అమృతపల్లి సూర్యనారాయణ, ఉపసర్పంచ్ లంక అజయ్, పిల్ల రామారావు, నందమూరి వేణుగోపాల్, మండది రవీంద్ర లింగమనేని చిన్ని,బుగ్గ శివ,మానికల శివాజీ, నల్లికాంత్, పిల్ల అదృష్ట తదితరులు పాల్గొన్నారు.

## నగర యాదవ సంఘ ప్రధాన కార్యదర్శిగా ముచ్చెర్ల సత్యనారాయణ



**హైదరాబాద్, జనవరి 23 (వార్తాప్రభ) :** గ్రేటర్ హైదరాబాద్ యాదవ సంఘం ప్రధాన కార్యదర్శిగా ముచ్చర్ల సత్యనారాయణ యాదవ్ నీ నియమించడం జరిగింది. నియామక పత్రాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా ముచ్చర్ల సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యత, రాజకీయంగా ఎదగడానికి సంఘం తరపు నుండి కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

# జననం తప్ప మరణం లేని మహనీయుడు..





**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గుడివాడ పట్టణ బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడివాడ పట్టణ బిజెపి అధ్యక్షులు డాక్టర్ మాచర్ల రామకృష్ణ మాట్లాడుతూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని గడగడలాడించిన స్వతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంగడాల సతీష్, గుడివాడ రూరల్ మండలం అధ్యక్షులు తేజ, ఎస్సీ మోర్చా నాయకులు దేవరపల్లి చిన్న, సీనియర్ పార్టీ నాయకులు శీలం శంకర్రావు, రవి ప్రసాద్, గానుగుల రాజా, మహిళా మోర్చా నాయకురాలు శ్రీమతి గోపిక, రీటా, మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో.. :** ఈ సుభాష్ చంద్రబోస్ గారి జయంతి సందర్భంగా గుడివాడలో స్థానిక కాకర్ల వీధిలో గల బోసు బొమ్మ సెంటర్ నందు గల సుభాష్ చంద్ర బోస్ గారి విగ్రహానికి దగ్గర ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి తెలుగుదేశం



మహిళా నాయకురాలు యార్లగడ్డ సుధారాణి మాట్లాడుతూ నేతాజీ మన భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ది గుడివాడ మహిళా వాకర్స్ అసోసియేషన్ అధ్యకురాలు యమ్. దీవెన, సెక్రటరీ వి. ప్రతిమ, ట్రజరర్ యమ్. కృష్ణ కుమారి,, లక్ష్మి నాంచారమ్మ, లక్ష్మి కుమారి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**తారకరామా వాకర్స్ క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో.. :** తారక రామా వాకర్స్ క్లబ్ గుడివాడ అధ్యక్షులు మెరుగుమాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో కాకర్ల వీధిలో గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా గవర్నర్ సనకా సుబ్బారావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ.వి.పి.బొగ్గరపు తిరుపతయ్య, జిల్లా కార్యదర్శి చిన్నం గంగాధర్ రావు, జిల్లా కోశాధికారి ఎం.సి హెచ్ నారాయణరెడ్డి, కార్యదర్శి బచ్చు రాధాకృష్ణ, తమ్మినేని రామ్మోహనరావు, యార్లగడ్డ సుధారాణి, వీరమాచనేని శైలజ, గార్డియన్ కొల్లాబత్తుల రామకృష్ణ తదితర సభ్యులు పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో.. :** స్థానిక టౌన్ హై స్కూల్ అవరణలో క్లబ్ నాయకులు నేతాజీ చిత్రపటానికి పూలమాల తో నివాళులు అర్పించారు. తరువాత నేతాజీ జీవిత విశేషాలు వాకర్స్ కృష్ణా జిల్లా ఎలక్ట్ గవర్నర్ లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, పూర్వ గవర్నర్ పర్వతనేని చంద్రశేఖర్, డైట్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, అధ్యక్షులు కోన రామారావు, అర్జా ప్రసాద్ లు తెలియజేశారు. ఎన్టీఆర్ స్టేడియం వాకర్స్ క్లబ్ తరపున విజయవాడ డా. పి. అజయ్, డా. ఎల్. శోభారాణి కంటి వైద్య బృందం బృందం తో 200 మంది బాల, బాలిక విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా 30 మంది విద్యార్థుల కు కళ్ళజోడు అవసరమవ్వగా త్వరలో పంపిణీ చేస్తామని తెలిపారు. క్లబ్ సభ్యులు పొన్నూరు సత్యనారాయణ, కందిపల్లి సూర్యనారాయణ, వంగపండు బ్రహ్మజి, అప్పల స్వామి, బొప్పన కుటుంబ రావు, కొమరోలు రామకృష్ణ, దిమ్మిటి శ్రీనివాస్, చింతా రామకృష్ణ, మున్నలూరి రామకృష్ణ, హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ వారిచే సైబర్ మోసాలపై అవగాహన




**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ వారి ఆధ్వర్యంలో సైబర్ మోసాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని స్థానిక జి.వి. పూర్ణచంద్ర కమ్యూనిటీ హాల్లో నిర్వహించారు. భారతీయ స్టేట్ బ్యాంకు మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ అయిన రొటేరియన్ బి.ముకుంద్ రాజ్ ప్రధాన వక్తగా ఈ అవగాహన కల్పించారు. ప్రస్తుతం రోజువారి జరుగుతున్న సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయి, వాటిని మనం ఎలా అరికట్టాలి అనే అంశాలను సవివరంగా వివరించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు టి.ఎన్. రాజశేఖర్ మాట్లాడుతూ డిజిటల్ కార్యకలాపాలపై అవగాహన లేని ఎంతోమంది ప్రజలు రోజువారి అనేక మోసాలకు గురవుతున్న విషయం మనందరికీ తెలుస్తోంది. కాబట్టి ఈ అంశంపై అవగాహన కల్పించడం కొరకు, ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ప్రజలందరూ డిజిటల్ కార్యకలాపాలపై అవగాహన పెంచుకుంటూ డిజిటల్ లేదా సైబర్ మోసాలకు గురికాకుండా ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి జి.కిరణ్ బాబు, ట్రెజరర్ నరహరిశెట్టి ప్రసాద్, ప్రెసిడెంట్ ఎలక్ట్ వై.నాగేశ్వరరావు, అసిస్టెంట్ గవర్నర్ నామిని ఎమ్.రమణమూర్తి, పూర్వ అధ్యక్షులు ఎ. సుబ్రహ్మణ్యేశ్వర రావు, కె. వెంకటేశ్వరరావు, బి. శంకరరావు, పొన్నూరు రామకృష్ణ, పి. చంద్రశేఖర రావు, రావి శ్రీ హర్ష చౌదరి, సభ్యులు కామినేని రాము, టి.ఎస్. కుటుంబ రావు, బి.ఎల్. నరసింహారావు, బి. రామారావు, ఎ. ప్రేమ్ చంద్, కె. శ్రీనివాసరెడ్డి, పి.వి. రామిరెడ్డి, రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిన్నే పెళ్ళాడతా హాస్య నాటిక ప్రదర్శన..

● ఆత్మీయ అతిధిగా పాల్గొన్న ప్రముఖ రచయిత్రి శ్రీమతి పుట్టి నాగలక్ష్మి..



**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** గురువారం డా॥ నందమూరి తారక రామారావు కళా మందిరం, శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో 'నిన్నే పెళ్ళాడతా' నాటక ప్రదర్శన జరిగింది. సరసిజ (థియేటర్ ఫర్ వుమన్, రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన ఈ నాటకాన్ని శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మి రచించారు. ఈ సందర్భంలో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశం నిర్వహణలో డాక్టర్ కె.వి. రమణాచారి, రామకోటేశ్వరరావు, డా. డి.యస్.యన్.మూర్తి, కోట్ల హనుమంతరావు, సినీ నాటక రచయితలు మాడభూషి దివాకర్‌బాబు, బుర్రా సాయి మాధవ్, డి. విజయ భాస్కర్, మధు చిత్తర్వు, డా. అమృతలత లతో పాటు గుడివాడకి చెందిన ప్రముఖ రచయిత్రి శ్రీమతి పుట్టి నాగలక్ష్మి ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయము వారు ఈనెల 21, 22, 23 తేదీలలో నిర్వహించిన 'నాటకం రాయడం ఎలా ?' అనే కథా రచయిత్రులకు ఉచిత శిక్షణా శిబిరంలో పుట్టి నాగలక్ష్మి శిక్షణ తీసుకున్నారు.

# విధుల్లోకి తీసుకోవాలి..

● 1200 రోజులకు చేరిన జీజీహెచ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన ● ఎమ్మెల్యే కొండబాబు వినతి



**కాకినాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ బోధన ఆసుపత్రిలో 2018 అక్టోబరులో డిఎంఈ ఆర్డరు జీవో నెం 151 ప్రకారం చేరి 2020 ఆప్కోస్ లో కలపబడి 2021 సెప్టెంబరులో అక్రమంగా తొలగించబడిన వివిధ జిల్లాల బోధన ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ గత 1200 రోజుల నుండి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి వద్ద నిరసన ధర్నా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు పాత్రికేయులతో మాట్లాడుతూ తామంతా 2018 నుండి 2021 వరకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలలో ఎంఎన్ఓ,ఎఫ్ఎన్ఓ, టైలర్,ఎలక్ట్రిషన్,లిఫ్ట్ ఆపరేటరుగా విధులు నిర్వహిచామని డిఎంఈ ఫోన్ ఆదేశాల మేరకు మమ్ములను కక్షపూరితంగా ఏవిధమైన సమాచారం ఇవ్వకుండా తొలగించడం జరిగిందని,హైకోర్టును ఆశ్రయించగా రిట్ పిటిషన్ వేసి ఉద్యోగాలను తొలగించవద్దని స్టే ఆర్డరు ఇచ్చినా ఆర్డరును సైతం లెక్క చేయకుండా ప్రభుత్వ ఉన్నత అధికారులు తమపై చిన్న చూపు చుస్తున్నారని ఔట్సోర్సింగ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై గత ప్రభుత్వంలో కాకినాడ జిల్లా కలెక్టరు వారిని , ప్రజా ప్రతినిధులను పలుమార్లు కలిసినా ఏవిధమైన ప్రయోజనం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో కూటమి ప్రభుత్వంలోనైనా తమకు న్యాయం జరుగుతుందని ఆశించి తామంతా కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)ను ,జిల్లా కలెక్టరు వారిని కలిసి వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. గత ప్రభుత్వం తమను కక్షపూరితంగా తొలగించి హైకోర్టు ఆర్డర్లను పక్కనపెట్టి తమపై కక్ష తీర్చుకున్నారన్నారని ఈ సందర్భంగా తెలిపారు. 1200రోజులుగా నిరసన తెలుపుతున్న తమకు కూటమి ప్రభుత్వంలో న్యాయం జరుగుతుందే నమ్మకంతో ఉన్నామన్నారు.దీనిపై కూటమి ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరుతున్నామన్నారు.ఈ నిరసన ధర్నాలో కాకినాడ ప్రభుత్వ ఆప్కోస్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# రోడ్డు సేఫ్టీపై ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థుల అవగాహన ర్యాలీ..



**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం రోజున స్థానిక నెహ్రూ చౌకు వద్ద గుడివాడ డిఎస్పి ధీరజ్ వినీల్ మరియు వన్ టౌన్ సి.ఐ. ఎస్. కొండపల్లి శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మరియు కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో భాగంగా జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలు.. ఆదిత్య డిగ్రీ కళాశాల, గుడివాడ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. వన్ టౌన్ ఎస్సై, ట్రాఫిక్ వన్ టౌన్ ఎస్సై మరియు టూ టౌన్ ఎస్సై కార్యక్రమంలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమాన్ని వుద్దేశించి డిఎస్పి ధీరజ్ వినీల్ గారు ట్రాఫిక్ రూల్స్ గురించి విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు, గుడివాడ ప్రజలందరూ కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఆ కార్యక్రమాన్ని కృష్ణా జిల్లా ఎస్పి ఆర్ గంగాధర్ రావు గారు ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు మరియు కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు మాట్లాడుతూ "ట్రాఫిక్ రూల్స్ ని అనుసరించడం అంటే, ఎదుటివారి జీవితాన్ని కాపాడట, కుటుంబమును రోడ్డుబారి పడకుండా ఉండేందుకు ఎంతగానో దోహదం పడుతుంది విద్యార్థులు ఈ సూచనల తప్పక పాటించాలని పోలీసు వారు అందిస్తున్న సేవలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ జీవన్ గారు మరియు కసెట్టి శ్రీనివాస్ గారు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే దేహధారుడ్యం మరియు మానసిక ఉల్లాసం - ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను,జనవరి 23 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలను గురువారం నాడు స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అట్టహాసంగా కృత్తివెన్ను మండలం సంగమూడి గ్రామంలోని జడ్పీ హైస్కూల్లో ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే క్రీడల పై ఆసక్తిని పెంచుకోవాలని చదువుతోపాటు ఇష్టమైన ఆటలలో ప్రావీణ్యం పొంది అత్యున్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు క్రీడలు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని ఆరోగ్యంగా ఉండేందుకు తోడ్పడతాయని ముఖ్యంగా మానసిక ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని కలిగిస్తాయని తెలిపారు క్రీడలలో రాణిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు సైతం పొందవచ్చు అని అందుకు ఉదాహరణగా ఆర్మీ ఆఫీసర్ అయిన క్రికెటర్ ధోని, కృష్ణా జిల్లా డిప్యూటీ కలెక్టర్ అయిన పీవీ సింధు పోలీస్ శాఖలో ఉన్నత పదవిని పొందిన మహమ్మద్ సిరాజ్ వంటి క్రీడాకారులే ఇందుకు నిదర్శనం అని వారిని స్ఫూర్తిగా తీసుకుని క్రీడల్లో రాణించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్థానిక జడ్పీటిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ సిబ్బంది నియోజకవర్గ స్థాయి మరియు మండల స్థాయిలో గల అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు వారి సిబ్బంది మరియు నియోజకవర్గ స్థాయి మండల స్థాయిలో గల కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సూర్య ఘర్ పథకం పై అవగాహన సదస్సు ర్యాలీ -తహసిల్దార్ పి. జాహ్నవి



**కంచికచర్ల,జనవరి 23 (వార్తాప్రభ) :** కేంద్ర కమిటీ ఆదర్శ గ్రామ జాబితాలో భాగంగా పరిటాల గుర్తించడం పడటం మరియు సూర్య పథకం పై అవగాహన సదస్సు ర్యాలీ గురువారం తహసీల్దార్ పి.జాహ్నవి నిర్వహించారు. ఈ సందర్భంగా కంచికచర్ల మండల తహసిల్దార్ పి జాహ్నవి మాట్లాడుతూ సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుతో నివాస గృహాలు వారి స్వంత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి విద్యుత్ బిల్లుల భారాన్ని తగ్గించుకునేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ పథకాన్ని జాతీయ స్థాయిలో నేషనల్ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీ (ఎన్ పి ఐ ఏ) మరియు రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఇంప్లిమెంటేషన్ ఏజెన్సీలు (ఎస్ ఐ ఏ ) అమలు చేస్తాయనీ, పీఎం సూర్య ఘర్ పథకంపై విద్యుత్ వినియోగదారులకు విస్తృత అవగాహన కల్పిస్తామని తద్వారా పెద్దఎత్తున ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోని కేంద్ర ప్రభుత్వం అందించే సబ్సిడీని వినియోగించుకోవాలని టాప్ సోలార్ ను ప్రోత్సహించాలని విద్యుత్ వినియోగదారులను కోరుతూ గ్రామస్తులకి సూచించారు.

# 200 మంది సీనియర్ తెలుగు దేశం కార్యకర్తలతో నారా లోకేష్ జన్మదిన వేడుకలు



**హనుమాన్ జంక్షన్,జనవరి 23 (వార్తాప్రభ) :** నందమూరి తారక రామారావు మనవడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, రాష్ట్ర ఐటీ మరియు విద్యాశాఖ మంత్రివర్యులు. నారా లోకేష్ జన్మదినం గురువారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లోని పుట్టగుంట పున్నమ్మ కాంప్లెక్స్ లో 200 మంది సీనియర్ తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు , నాయకులు కేక్ కటింగ్ చేసి వైభవంగా నిర్వహించారు. నారా లోకేష్ చిత్ర పటం తో తయారు చేసిన 5 కిలోల కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో వేగుంట రాము , హనుమంతు నాగేశ్వరరావు , నందిగం స్వామి , చలసాని శ్రీనివాసరావు , త్రిపురనేని సత్యన్నారాయణ, సుంకర జగన్మోహన్ రావు , చలసాని ఆంజనేయులు , గుండపనేని ఉమావరప్రసాద్ , యలమంచిలి శ్రీరామ చంద్ర మూర్తి , వెనిగళ్ల వెంకట రామారావు , పాలడుగు శ్రీధర్ , రావులపాటి భాను కుమార్ , చలసాని రాజా, చలసాని శ్రీనివాసరావు, కొల్లి బుజ్జి , మజ్జిగ నాగరాజు , కాలపాల కుమార్ , కొండపల్లి వెంకన్న , మిక్కిలినేని ఈశ్వరరావు , కన్నిగంటి రంగారావు , చేదుగొండి శివ శంకర్ , కాటుమాల అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.

# కంకిపాడులో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు



**కంకిపాడు,జనవరి 23 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు సుదిమెళ్ళ రవీంద్ర అధ్యక్షతన రాష్ట్ర ఐటీ మరియు విద్యా శాఖ మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మాజీ ఎంపీపీ దేవినేని రాజా, తెలుగుదేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండ్రిది తనయుడిగా తనకు కేటాయించిన శాఖలో పాలన సాగిస్తూ, యువ్వగలం పాదయాత్రతో టిడిపిని అధికారంలో తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో కోటి సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నే ధనయ్య, ఏనుగు జయప్రకాష్, రాజా, విక్రమ్, కొండవీటి శివయ్య, కొండ నాగేశ్వరరావు, బొర్రా వెంకట్, జరుగు శ్రీనివాస్ రావు, బొప్పిడి శివరామకృష్ణ, రామారావు, శివ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# జి.కొండూరు లో ఘనంగా మంత్రి లోకేష్ జన్మదిన వేడుకలు



**జి.కొండూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుక లు స్థానిక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు పజ్జూరు రవికుమార్, లంక రామకృష్ణ వరప్రసాద్ లు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ యువగళం తో రాక్షస రాజ పాలనకు చరమగీతం పాడి ప్రభంజనం సృష్టించిన యువనేత నారా లోకేష్ తండ్రికి తగ్గా తనయుడిగా తన ప్రస్థానం కొనసాగిస్తు న్నారని అన్నారు.పాలనలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతున్న మేధావి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వుయ్యూరు నరసింహారావు,ఎంపీటీసీ నూతక్కి అపర్ణ, డిసీ చైర్మన్ ఉమ్మడి వెంకటస్వామి, డబ్ల్యూ యు ఏ (WUA) అధ్యక్షులు కేసరి వెంకటేశ్వర రెడ్డి, నెల్లూరు లీలా శ్రీనివాస్,కాజ బ్రహ్మయ్య, పజ్జూరు రామకృష్ణ, పచ్చిగోళ్ళ బాలకృష్ణ, రేణుమడుగుల శివయ్య, పజ్జూరు శ్రీనివాసరావు,బూరుసు శివ, తాడికొండ ఉమా ,బడుగు రమేష్ ,బద్రి వెంకటేశ్వరరావు,నూతక్కి రాజా, బేతపూడిచిననరసయ్య, పజ్జూరు శ్రీనివాసరావు, మేచారపు వెంకట్రావు, కందుల విశ్వ కుమార్, పజ్జూరు వెంకట స్వామి,పజ్జూరు సాంబశివరావు, బట్టిప్రోలు నాగేంద్రబాబు,పజ్జూరు విజయ్, షేక్ కరీముల్లా, షేక్ బాబు, మందాది కోటేశ్వరరావు,గురువిందపల్లి బాలరాజు, కొడాలి జోజి, బడుగు శ్రీనివాసరావు, గొడవర్తి చిన్న కృష్ణయ్య, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎ.ఎన్.ఆర్ కళాశాల తెలుగు విభాగాధిపతికి డాక్టరేట్ ప్రధానం



**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** ఎ. ఎన్. ఆర్. కళాశాల తెలుగు విభాగాధిపతి శ్రీమతి దాసరి సుశీల్ ప్రత్యూష ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు డాక్టర్ కందిమళ్ళ సాంబశివరావు పర్యవేక్షణలో "శ్రీ వేలూరి శివరామశాస్త్రి కథలు–నాటకాలు పరిశీలన" అనే అంశంపై పరిశోధనను పూర్తిచేసి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్.డి) డిగ్రీ సాధించినట్లు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ అధికారిక ఉత్తర్వులు 9/ 1/ 25 న జారీ చేశారు. ఈ సందర్భంగా డి.ఎస్. ప్రత్యూష కు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ శ్రీ . కె .ఎస్. అప్పారావు, ప్రెసిడెంట్ శ్రీ ఎల్. ఆర్. కె ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్.పి.జె.ఎస్. కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి బి.ఎస్.ఎస్.పద్మజ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలియజేశారు.


దేవదాయ ధర్మదాయ శాఖ

## శ్రీ భీమేశ్వరస్వామివారి దేవస్థానము, బంటుమిల్లి రోడ్, గుడివాడ

**షాపుల టెండరు కం బహిరంగ వేలం ప్రకటన**

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామివారి దేవస్థానమునకు చెందిన ఈ దిగువ షెడ్యూలు నందు గల షాపులు అద్దె లైసెన్సు హక్కునకు స్వాధీనపరచిన కాలం నుండి 3 సం॥ల కాలపరిమితికి ది. 29-01-2025 బుధవారం సాయంత్రం 3:00 గంటలకు శ్రీ స్వామివారి దేవస్థానం వద్ద కార్య నిర్వహణాధికారి గారిచే లీజుకు బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ఆసక్తి కలవారు ఈ వేలం పాటలో పాల్గొనవచ్చును.

| వ.నెం. | షాపు నెం. | విస్తీర్ణం | షాపుకు ధరావతు | హామీ |
|---|---|---|---|---|
| 1 | 7/121 | 17.36 X 6.10 | 10,000/- | హెచ్చుపాటదారుడు పాట అయిన అనంతరం 6 నెలల అద్దెను అడ్వాన్స్‌గా చెల్లించవలెను. రూ. 1,00,000/- విలువ గల ఆస్తిని హామీగా ఇవ్వవలెను. |
| 2 | 7/122 | 17.36 X 6.10 | 10,000/- | |
| 3 | 7/124 | 06.00 X 8.00 | 10,000/- | |
| 4 | 7/134 | 07.00 X 6.00 | 10,000/- | |
| 5 | 7/135 | 07.00 X 6.00 | | |

**కొన్ని ముఖ్యమైన షరతులు**

1. ఈ బహిరంగ వేలం పాట దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల మంజూరు ఉత్తర్వులకు లోబడి సంస్థ కార్యనిర్వహణాధికారిచే జరుగుచున్నది.
2. ఈ వేలంపాటలో పాల్గొనుటకు దేవస్థానమునకు బకాయిలు ఉన్నవారు గాని లేదాలావాదేవీలు ఉన్నవారు గాని పాటలో పాల్గొనరాదు.
3. హెచ్చుపాటదారుడు స్వయముగా వ్యాపారం చేసుకొనవలెను. ఎవరికి సబ్‌లీజు గాని, వేరొకరికి బదలాయించుట గాని చేయరాదు.
4. హెచ్చుపాటదారుడు షాపునందు చట్టవ్యతిరేకమైన మత్తుపదార్థములు గాని, పానీయములు గాని విక్రయించరాదు. మరియు మతపరమైన కార్యక్రమములు చేయరాదు.
5. పాటదారుడు ధరావతుతోపాటు 1 లక్ష విలువగల సాల్వెన్సీ సర్టిఫికెట్ ఇవ్వవలెను.
6. హెచ్చుపాటదారుడు ప్రథమ ధరావత్తుగాక 6 నెలలు అద్దె డిపాజిట్ వెంటనే చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు చెల్లించని యెడల పాట హక్కును రద్దుపరచి ధరావతుగా చెల్లించిన సొమ్మును అపరాధము క్రింద దేవస్థానమునకు జమచేసి సదరు షాపులను మరల బహిరంగవేలం నిర్వహించబడును. సదరు 6 నెలలు అద్దె కాలపరిమితులు ముగిసిన పిదప ఖాళీ చేయునపుడు తిరిగి యివ్వ నిర్ణయం. దీనికే వడ్డీ ఇవ్వబడదు.
7. సదరు బహిరంగవేలం పాటకు ముందుగా ప్రతి పాటదారుడు షాపులను వివరముగా చూసుకొని పాల్గొనవలయును. తదుపరి ఎటువంటి తగాదాలు చేయరాదు.
8. ఇతర వివరములకు దేవస్థానం ఆఫీసువనిచేయు దినములలో సంప్రదించవలెను.

ఇట్లు

గుడివాడ
ది. 20-01-2025

సం. కె.వి. గోపాలరావు
కార్యనిర్వహణాధికారి


Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు

● నారా లోకేష్ యువగళం తో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. ● గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యా వ్యవస్థను నారా లోకేష్ గాడిలో పెడుతున్నారు. ● నారా లోకేష్ జన్మదినాన్ని పండగల చేసుకున్నాం.. ● తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర నాయకుడు, పి. వి. ఫణి కుమార్.....



**మచిలీపట్నం,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకులు, పి. వి. ఫణి కుమార్, లొల్ల కుటుంబ శాస్త్రి ల ఆధ్వర్యంలో మచిలీపట్నం నగరంలోని పలు దేవాలయాల్లో మంత్రి, నారా లోకేష్ పేరున ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ప్రచార కార్యదర్శి, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన రాష్ట్ర నాయకుడు, పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ నారా లోకేష్ కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడ్డారు. ఎన్టీఆర్ మనవడిగా చంద్రబాబు తనయుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. నారా లోకేష్ యువగళం తో ప్రజల్లో విశ్వాసాన్ని నింపారు. గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన విద్యావ్యవస్థను నారా లోకేష్ గాడిలో పెడుతున్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా లక్షల కోట్లు పెట్టుబడులు రాష్ట్రానికి తేవటంలో నారా లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారు. వారసత్వం పేరుతో వ్యవస్థలను తప్పుదోవ పట్టించకుండా ఒక సిస్టంతో ముందుకు వెళుతున్న నాయకుడు నారా లోకేష్ అని అన్నారు. నారా లోకేష్ రెడ్ బుక్ తెరవాల్సిందే రాష్ట్రాన్ని నరక కూపంలోకి నెట్టేసిన వారికి గుణపాఠం చెప్పాల్సిందే అని అన్నారు. అప్పుడే కార్యకర్తల కువిశ్వాసం కలుగుతుంది రాష్ట్రం గాడిలో పడుతుంది దుర్మార్గులకు చరమగీతం పాడినట్లు అవుతుంది. రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన నాయకుడు, లోల్లా కుటుంబ శాస్త్రి మాట్లాడుతూ.... నారా లోకేష్ జన్మదినాన్ని పండుగలా చేసుకున్నా మన్నారు. నారా లోకేష్ ను చంద్రబాబు తీర్చిదిద్దు తున్నారు నారా లోకేష్ రాష్ట్రానికి అమూల్య మైన నాయకుడిలా మారబోతున్నారు. నాయకుడిగా మారాలంటే ప్రజల గుండెచప్పుడు వినాలి యువగళం తో వేల కిలోమీటర్లు తిరిగి ప్రజల కష్టాలు తెలుసుకున్నారు. ఒక అనుభవమైన లెజెండ్ లీడర్ నాయకత్వంలో నారా లోకేష్ పని చేస్తున్నారు. చంద్రబాబు రాష్ట్రానికి యువ నాయకులను అందిస్తున్నారు జీవితకాలం ఆయనే ఉండాలన్న ఆలోచన కలిగిన వారు కాదు చంద్రబాబు. యువగళం తో నారా లోకేష్ సత్తా చాటారు. నారా లోకేష్ ను హోప్ ఆఫ్ ది ఆంధ్ర ప్రదేశ్ గా ప్రజలు భావిస్తున్నారు. గతంలో నారా లోకేష్ మంత్రిగా ఉన్నప్పుడు అనేక అవార్డులు ఆయనను వరించాయన్నారు. తిరిగి అదే స్థాయిలో లోకేష్ పనిచేస్తున్నారు ఆంధ్ర రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలవబ–ోతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడుపుతూ, యువతకు అండగా నిలబడుతున్న మంత్రి నారా లోకేష్ కు భగవంతుడు మంచి శక్తిని, ఆయురారోగ్యాలు ఇచ్చి ప్రజలకు మరింత సేవ చేయాలి అని భగవంతుని కోరుకుంటూ రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా పలు దేవాలయాల్లో మంత్రి నారా లోకేష్ పేరుతో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించడం జరిగింది అయన అన్నారు.

# స్వర్ణాంధ్రప్రదేశ సాధనలో ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వామ్యులు కావాలి : ఎమ్మెల్యే రాము

● కృష్ణాజిల్లా ఏ.పీ. ఎన్జీవోస్ అసోసియేషన్.. టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాము..



**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబు నాయుడి సారథ్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా సాగుతున్న రాష్ట్రానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు అండగా నిలవాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. కృష్ణాజిల్లా ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ముద్రించిన 2025 సంవత్సర టేబుల్ క్యాలెండర్ ను రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం ఉదయం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడుతూ...పిచ్చోడి చేతిలో రాయిలా మారిన ఐదేళ్ల వైసీపీ పాలనకు స్వస్తి చెప్పి కూటమి పార్టీలకు పట్టం కట్టడంతో కీలక భూమిక పోషించిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం రుణపడి ఉంటుందన్నారు. గతంలో వైసీపీ ఇచ్చిన భూటకపు హామీలను నమ్మి పిచ్చివాడి చేతికి రాయి ఇచ్చినట్లు జగన్‌కు రాష్ట్రాన్ని అప్పగించామన్నారు. అయితే ప్రజలు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు జరిగిన పొరపాటు సరిదిద్దుకొన్నారన్నారు. పరిపాలన అనుభవం ఉన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేశారని, కూటమిలో భాగస్వామైన జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ సహకారం, దేశప్రధాని నరేంద్రమోడి తోడ్పాటుతో రాష్ట్రం అభివృద్ధిలో ముందడుగు వేస్తుందని ఎమ్మెల్యే రాము పునరుద్ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ అధ్యక్షులు కేపీ రావు, ప్రధాన కార్యదర్శి జి. రాజేంద్రప్రసాద్, కృష్ణాజిల్లా అసోసియేట్ అధ్యక్షుడు షేక్ ఫరీద్ భాష, మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మల సంయుక్త కార్యదర్శిలు వెంకటాద్రి, మనోజ్, కోశాధికారి పీవీఆర్ ప్రసాద్, అసోసియేషన్ పెద్దలు కోటేశ్వరరావు, శ్రీనివాస్, మహేష్, సోమశేఖర్, మహంకాళి, రమేష్, పలువురు ఎన్జీవో నేతలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లడమే ఆశయంగా మంత్రి లోకేష్.. ఎమ్మెల్యే రాము

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు..

● నియోజకవర్గం లో కేక్ కటింగ్‌లు.. అన్న క్యాంటీన్లలో అన్న దాన వితరణలు..





**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** విద్య, సాంకేతిక రంగాల్లో రాష్ట్రాన్ని ప్రగతి పథంలోకి తీసుకెళ్లడమే ఆశయంగా మంత్రి లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో.. నియోజకవర్గ టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో మంత్రి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఉదయం ఘనంగా జరిగాయి. కూటమి పార్టీల శ్రేణులతో కలిసి.. లోకేష్ పుట్టినరోజు కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే రాము.. కూటమి నాయకులు మరియు కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మీడియాతో మాట్లాడుతూ.. గుడివాడ నియోజకవర్గ ప్రజల తరపున మంత్రి లోకేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు. నాకు అత్యంత ఇష్టమైన నాయకుడు లోకేష్ నేతృత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అనేక సందర్భాల్లో మంత్రి లోకేష్ ను కలిశానని.. ఆయనను కలిసిన ప్రతిసారి రాష్ట్ర అభివృద్ధి గురించే నిత్యం ఆలోచిస్తూ ఉండేవారని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో కోటి సభ్యత్వాలు నమోదు అవ్వడం లోకేష్ గొప్పతనమేనని.. కార్యకర్తలను కుటుంబ సభ్యులుగా భావించి సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన గొప్ప నాయకుడు లోకేష్ అని ఎమ్మెల్యే రాము కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, లింగం ప్రసాద్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజులు, ఆర్యవైశ్య సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ గోకవరపు సునీల్, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ జోన్స్ దయానంద్, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యార్లగడ్డ రవి, షేక్ ఇబ్రహీం, కొత్తా మురళీకృష్ణారావు, లోయ శివాజీ, అడుసుమిల్లి శ్రీనివాస్, పల్లెబాట రాజా, ముల్లపూడి రమేష్ చౌదరి, భవాని, సమ్మెట బ్రహ్మాజీ, అందుగుల యేసుపాదం, పోలాసి ఉమయ్య, సయ్యద్ జబీన్, అల్లాడ శ్రీనివాస్, రామిదేనీ వేణుబాబు, సిరిపురపు తులసీరాణి, డేవిడ్, మూడేడ్ల శ్రీధర్, కొల్లి రమ్య, మాదాల సునీత, దాసు శ్యాం కుమార్, గడ్డం ప్రకాష్ దాస్, చాగంటిపాటి దేవేంద్రుడు, యార్లగడ్డ సుధారాణి, గుత్తా చంటి, రెడ్డి షణ్ముఖం, షేక్ జానీ, పొట్లూరి రమాదేవి, వీరమాచనేని శైలజ, వసంతవాడ దుర్గారావు, పంద్రాజు సాంబయ్య, జనసేన నాయకులు కుంచనపల్లి సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ పరిధిలోని టిడిపి– బిజెపి – జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళ, తెలుగు యువత, అనుబంధ విభాగాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ అన్న క్యాంటీన్‌లో అన్నదాన వితరణ.. :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్య శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి తనయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు గారి జన్మదినం సందర్భంగా గుడివాడ శాసనసభ్యులు శ్రీ వెనిగండ్ల రాము గారి ఆధ్వర్యంలో గుడివాడ అన్న క్యాంటీన్ నందు ప్రజలకు ఉచితంగా భోజనం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గుడివాడ టౌన్ ప్రెసిడెంట్ దింట్యాల రాంబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగం ప్రసాద్ గారు, పోలాసి ఉమా మహేశ్వరరావు గారు, గుడివాడ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు సయ్యద్ జబీన్ గారు, రూరల్ పార్టీ ప్రెసిడెంట్ వాసే మురళీ గారు మరియు టీం లోకేష్ నారా మచిలీపట్నం పార్లమెంట్ ఇంచార్జి వేగే వెంకట తరుణ్, సతీష్ బాబు, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

# తాతకు తగ్గ మనుమడిగా తండ్రికి తగ్గ తనయుడుగా నారా లోకేష్



**కంచికచర్ల,జనవరి 23 (వార్తాప్రభ) :** రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ జన్మ దినాన్నిపురస్కరించుకొని మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ము–ఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య భారీ కేకును ఎన్డీఏ కార్యకర్తలను నడుమ ఆమె చేతులతో భారీ కేకు ను కట్ చేశారు ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం యువ గళం పేరుతో రాష్ట్రమంతా పాదయాత్ర చేసి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను స్వయంగా పరిశీలించి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కార మార్గాలు చూపుతూ ముందుకు సాగుతున్న రాష్ట్ర ఐటీ విద్య శాఖ మాత్యులు నారా లోకేష్ అని విద్యారంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఐటి విద్యాశాఖ మంత్రిగా ఉంటూ ఆ రెండు శాఖల ద్వారా అనేక కార్యక్రమాలు చేపడుతూ అనేక కంపెనీలను ఆంధ్రప్రదేశ్ కు తీసుకువస్తూ ఆంధ్రప్రదేశ్ ను విద్య ఐటీ రంగాల్లో ముందుకు తీసుకు రావడానికి కృషి చేస్తున్నారని ప్రజల కోసం నిరంతరం తపించే సేవ తత్వం కలిగిన గొప్ప నాయకుడు నారా లోకేష్ అని గెలుపు సాధించే వరకు నిరంతరం అవిశ్రాంత పోరాటం సమయస్ఫూర్తిగా పనిచేస్తూ తాతకు,తండ్రికి తగ్గ తనయుడిగా పేరు సంపాదించుకున్నారని అలాగే ప్రజల యొక్క ఆదరాభిమానాలు పొందుతున్నారని రానున్న రోజుల్లో నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రంలో విద్య ఐటి రంగాల్లో మరింత ముందుకు దూసుకు పోతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉంటూ కార్యకర్తల అండగా నిలబడుతూ తెలుగు దేశం పార్టీ సభ్యతలు కోటికి పైగా నమోదు అవ్వడం లో నారా లోకేష్ కృషి ఎనలేనిదని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు గుత్తరత్నం తాడపనేని లక్ష్మణరావు నన్నపనేని నరసింహారావు గుర్రం రామకృష్ణ మండల తెలుగు యువత అధ్యక్షులువెలగ రామకృష్ణ మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు పంచాయతీ వార్డు మెంబర్ గుత్త ఓంకార్ టౌన్ పార్టీ అధ్యక్షులు వేమా వెంకట్రావు వేల్పుల శ్రీనివాసరావు గూడవల్లి గణేష్ వేమా కిషోర్ శేషం కనకరత్నం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణావత్ సైదులు వాసు బర్రె బుడ్డి సూర్య ప్రకాష్ అను మాల వాసుమాజీ ఎంపిటిసి సభ్యులు రొంపిచర్ల శ్యాము నంబూరు దుర్గారావు కోపూరి ఫణిగోగుల గుంట రామకృష్ణ శంకర్రావు బర్రె కొండూరు శరత్ కృష్ణ నగరికంటి ఏసోబు షేక్ మస్తాన్ షేక్ ఇమాంబి బాణావాత్ సుధాకర్ షేక్ మున్ని షేక్ మహబూబ్ జానీ పఠాన్ భాజి ఖాన్ చింతల చంద్రకళ నాగవరపు జ్యోతి స్వామి వల్లెపుశ్రీనివాసరావు రాజేష్ అజయ్ చలువాది నాగేశ్వరరావు తదితర ఎన్డీఏ కూటమి నాయకులతో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో పదవ తరగతి స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ..



**విజయవాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు మరియు ఉపాధ్యాయ సేవాదళ్ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించబడిన పదవ తరగతి స్టడీ మెటీరియల్ పుస్తకం ను ఆంధ్ర ప్రదేశ్ పాఠశాల విద్యాశ కమిషనర్ వి.విజయ రామ రాజు విజయవాడ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యా శాఖ కమిషనర్ వి విజయ రామ రాజు మాట్లాడుతూ డెమొక్రటిక్ పి.ఆర్ టి.యు,ఉపాధ్యాయ సంఘం వారు చక్కటి లక్ష్యం తో ఒక మంచి ఆ శయం తో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో స్టడీ మెటీరియల్ రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా డెమొక్రటిక్ పిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి.శ్రీను మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ పాఠశాల లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి సమాధానా లతో కూడిన మోడల్ క్వశ్చన్ పేపర్ల పుస్తకాన్ని రూపొందించామని దీని రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు ఉచితంగా నమూనా కాపీల ను పంపిణీ చేస్తా మన్నారు. మా అను బంధ సేవా భాగం ఉపాధ్యాయ సేవాదళ్ ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరము రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో విద్యా సామాజిక సేవా కార్యక్రమాలను. నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం పాఠశాల హై స్కూల్ గా ఉన్నతీ కరణకు కృషి చేస్తా



**కోడూరు, జనవరి 23 (వార్తాప్రభ) :** రామకృష్ణాపురం పాఠశాల హై స్కూల్ గా ఉన్నతీ కరించడానికి తనవంతు కృషి చేస్తాన ని తూర్పు కృష్ణా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కోడూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ,ఉపాధ్యాయులు విద్యార్థులు పీసి చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అద్దంకి పాండురంగరావు ,పాఠశాల కమిటీ చైర్మన్ అద్దంకి ఉష, ప్రధానోపాధ్యాయులు కారాని నాగార్జున, ఉపాధ్యాయులు పెరవలి రాంబాబు, మన్నే ప్రేమ్ చంద్, వేణు లు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనకు చదువే ఆయుధం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

● మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో సైన్స్ ప్రయోగశాల ప్రారంభించిన ఎమ్మెల్యే రాము..





**గుడివాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** చదువుకు ఉన్న ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, పేదరిక నిర్మూలనకు చదువే ఆయుధమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. స్థానిక గీతా భవన్ రోడ్డులోగల ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్.ఆర్.ఐ డాక్టర్ గోరంట్ల వాసు బాబు దాతృత్వంతో ఏర్పాటుచేసిన సైన్స్ ప్రయోగశాలను కుమార్తె ఎఫిషియన్సీ సొల్యూషన్స్ ఎం.డి వెనిగండ్ల ప్రత్యూషతో కలిసి ఎమ్మెల్యే రాము, గురువారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రయోగశాలలో ఏర్పాటుచేసిన అత్యాధునిక సాంకేతిక పరికరాలను అధ్యాపకులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అత్యాధునిక పరికరాలతో ప్రయోగశాల ఏర్పాటు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాము.. విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా ఉపాధ్యాయులు చూడా లని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వెనిగండ్ల ప్రత్యూష మాట్లాడుతూ బాలికల తల్లితండ్రులు తమ ఆలోచనలను మార్చుకొని ఆడపిల్లలను కూడా బాగా చదివిస్తే వారు సాధించలేనిది ఏదీ లేదన్నారు. ప్రపంచంలోని లక్షలాదిమంది య–ువతులు అనేక రంగాల్లో అగ్రగాములుగా ఉంటూ మహిళా శక్తిని చాటి చెబుతున్నార న్నారు. ఎమ్మెల్యే వెనిగంట్ల రాము మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రభుత్వ విద్యాసంస్థల బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. విద్యార్థినిలకు ఎంతో ఉపయోగకరంగా ల్యాబ్ ఏర్పాటు చేసిన దాతలను ఎమ్మెల్యే రాము అభినందించారు. గుడివాడలో ఉన్న మిగతా పాఠశాలల్లో కూడా సైన్స్ ల్యాబ్ లు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అల్లాడ శ్రీనివాస్, తానా మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి, ఎంఈఓలు విజయ్, బాలాజీ, పాఠశాల హెచ్ఎం ప్రమీల రాణి, స్థానిక పెద్దలు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# యువగళంతో జనహృదయాలు గెలిచి నారా లోకేష్



**కోడూరు,జనవరి 23 (వార్తాప్రభ) :** యువగళంతో జనహృదయాలు గెలిచి, తండ్రికి తగ్గ తనయుడు,అనునిత్యం ప్రజాసేవకై అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడు టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని కోడూరు మండల టీడీపీ అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. గుర–ువారం నారా లోకేష్ జన్మదిన సందర్భంగా కోడూరు ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి ,టపాసులు కాల్చి,మిఠాయిలు పంచి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోడూరు టీడీపీ టౌన్ అధ్యక్షులు పూతబోయిన శ్రీనివాసరావు, వేములపల్లి రాజేష్, పిల్లి మల్లికార్జునరావు, వేములపల్లి శ్రీకృష్ణ, అప్పికట్ల రవీంద్ర, బొలిశెట్టి విఠల్రావు, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, కడవకొల్లు నాంచారయ్య ,చింతల రమేష్, బొడ్డు వెంకన్న, గోగినేని సోమశేఖర రావు, వీరంకి వెంకన్న, వేముల వేలాద్రి, బడే పిచ్చయ్య, గుంటూరు గిరి, పాశం పాండురంగారావు, రేపల్లె ప్రతాప్ బండే వెంకటేశ్వరరావు, స్థానిక పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు పాల్గొన్నారు.

# సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కోలవెన్ను వీఆర్ఓ



**కంకిపాడు,జనవరి 23 (వార్తాప్రభ) :** మండల కేంద్రమైన కంకిపాడు లో మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు కస్తూరి అర్జునరావు సమక్షంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. వీఆర్వోలు అందరూ ఏకగ్రీవంగా కోలవెన్ను వీఆర్వో గా పని చేస్తున్న మల్లికార్జున్ రావుని అధ్యక్షులుగాను, పునాదిపాడు వీఆర్ఓ విజయ్ కుమార్,సుబ్రహ్మణ్యం వేల్పూరు వీఆర్ఓ, ట్రెజరీ చైతన్య, మహిళా సంయుక్త కార్యదర్శి దుర్గా రావమ్మ, కార్యవర్గ సభ్యులుగా డేవిడ్ రాజు,కొండబాబు, సుబ్బారావు ఎన్నికయ్యారు ఈ మేరకు తీర్మాన కాపీని తహసీల్దార్ భావన్నారాయణ అందజేశారు. అనంతరం 2025 నూతన వీఆర్ఓ డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవిన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందజేయాలని, కార్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ అనురాధ, సిబ్బంది, సర్వాయర్ భాస్కరరావు, ఆర్ఐ ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ ను పరిశీలించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

● ఆసుపత్రిలో పలు విభాగాలు పరిశీలన

● వార్డుల్లో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా



**కాకినాడ,జనవరి 23 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించారు. ముందుగా ఆయన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ లావణ్య కుమారి, వైద్యులు,సిబ్బందితో కలిసి ఆసుపత్రిలో ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ, ట్రామా, సర్జికల్,మెటర్నిటీ, ఎంఆర్ఐ సిటీ స్కాన్, టీబి వార్డు, ఓపీ, నర్సింగ్ స్కూల్ విభాగాలను పరిశీలించారు. అలాగే ఆస్పత్రి ఆవరణలో రూ. 42 కోట్లతో నిర్మిస్తున్న మదర్ చైల్డ్ హెల్త్ బ్లాక్ ను పరిశీలించారు, అనంతరం ఆసుపత్రిలో పలు వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోనే అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తున్న కాకినాడ జీజీహెచ్ ను మరింత అభివృద్ధి పరిచి పేదలకు అత్యుత్తమ వైద్య సేవలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ప్రజా ప్రతినిధులు, ఆసుపత్రి వైద్యుల నుండి అభివృద్ధికి సంబంధించి వివరాలు సేకరించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులను సమీకరించడంతో పాటు ఎంపీ లాడ్స్ నుండి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డా. ఎస్.లావణ్య కుమారి, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. పి శ్రీనివాసన్,ఆర్ ఎం ఓ డా.ఎన్.రాజకుమారి, డిప్యూటీ కలెక్టరు ఎన్. శ్రీధర్,వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి నాయకులను తీర్చిదిద్దాలి



**రాజాం,జనవరి 23 (వార్తాప్రభ) :** రాజాం రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను నిర్వహించారు. రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో విలాసవంతమైన జీవితాన్ని విడిచిపెట్టి అహర్నిశలు శ్రమించి తన జీవితాన్ని దేశం కోసం అంకితం చేసిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అని తెలియచేశారు. అలాగే అణువణువునా దేశభక్తి కలిగి అపారమైన ధైర్య సాహసాలతో బ్రిటీష్ వారి గుండెల్లో భయాన్ని పుట్టించి, కొన్ని కోట్ల మంది భారతీయులకు అండగా నిలబడి ధైర్యాన్ని ఇచ్చి, చివరి క్షణం వరకు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసి స్ఫూర్తి ప్రదాతగా చిరంజీవిగా ఎప్పటికీ భారతీయుల హృదయాల్లో నిలిచిపోయేలా జీవించిన సుభాష్ చంద్రబోస్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని మనం కూడా నైతిక ధైర్యంతో దేశ భక్తిని నింపుకుని సమాజ హితం కోసం జీవించాలని జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాజాం రెడ్ క్రాస్ చైర్మన్ కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, జాతీయ యువజన అవార్డ్ గ్రహీత పెంకి చైతన్య కుమార్, మోటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, నడికుప్పల తారకేశ్వరరావు, గట్టి పాపారావు, కుల్లూరు తిరుమలేశ్వర రావు, అచ్యుతరావు, ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్, దామెరా రాజా మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.